

"డియర్ భారతీ!

ఎలాంటి కబురు చెబుతాను! కోపగించుకుంటావని నాకు తెలుసు! ఏం చెయ్యను మరి? నా పెళ్ళి నీకు కూడా తెలియనంతటి రహస్యంగా జరగవలసివచ్చిందని నాకూ బాధగానే ఉంది! నీకేమిటి? మా పెళ్ళి అయ్యే అంతవరకు, మా అమ్మ, నాన్న, అన్నయ్య, వదినలకు కూడా తెలీదనుకో! ఇంతకి వరుడు... అదే మా శ్రీవారు, ఎవరనుకుంటున్నావ్? నీకుగుర్తుందా? నీపెళ్ళికి ముందు, అదేలే. . . మనం స్కూల్ ఫైనల్ పాసైన కొత్తలో, మా ఇంటి మేడమీద గదిలో అద్దెకు దిగాడూ? చంద్రశేఖరం.....ఇక్కడే గుమాస్తాగా పని చేస్తున్నాడు. పూర్తిగా బెంగాలీ బాబులా ఉంటాడు... గుర్తు వచ్చిందా? అతగాడే!

సరే, ఇకఎందుకలా రహస్యంగా చేసుకున్నానంటావా? నీకు తెలుసు గదా? మాఅమ్మ, నాన్నల మనస్తత్వం! కులాల, మతాల పట్టింపులు, చాదస్తాలు అసలే ఎక్కువ గల కుటుంబం మాది! దానికి తగ్గట్టుగానే చంద్రశేఖర్ అన్యకులస్థుడయిపోయె! మా ఇద్దరి ప్రేమ వ్యవహారం గుట్టుగానే ఉంచుదామనుకున్నాం! కాని లాభం లేకపోయింది! ఒక రోజు అన్నయ్య కంటబడ్డాం! చేసేదిలేక వెల్లడించాను. కానీ, నువ్వే చెప్పు భారతీ! నేనేం పసిపిల్లనా? నా జీవిత భాగస్వామిని ఎన్నుకునే స్వాతంత్ర్యము, వివేకము నాకు లేవు? అందము, చదువు, తెలివితేటలు, సంస్కారము అన్నీ ఉన్న చంద్రశేఖర్‌ని నేను ప్రేమించడము, అతన్ని వివాహం చేసుకోవాలనుకోవడము ఏం తప్పు? [illegible] మాత్రపు దానికి కులాల చీకటి తెరలెందుకు?

కాని, మా అన్నయ్య, అమ్మ, నాన్న ఒకటే ఘోష! అతగాణ్ణి తక్షణం రూం ఖాళీ చేయించేంతవరకు నిద్రపోలేదు! మనిషిని దూరం చెయ్యగలరు గాని,

బాల్యస్మృతులు మధురాతిమధురాలు కావచ్చు. జీవితంలో తగిలే అఘాతాలకు తట్టుకొని నిలబడగల శక్తి ప్రసాదించేవి కావచ్చు. కాని బాల్యదశ మాత్రం నిజంగా మధురమైనది కాదు. పైగా బాల్యం కోరికల పుట్ట. నెరవేరేవి తక్కువ.

---

మనసును, మమతను దూరం చెయ్యగలరా? ఎవరేనా?

చంద్రశేఖర్ కూడా నన్ను వదిలి క్షణం ఉండలేని స్థితికి వచ్చేశాడు! ఎలాగైతేనేం, పద్మవ్యూహంలాటి కట్టుబాట్లు తప్పించుకుని, పార్కులో కలుసుకుని చివ్వగా నేను, చంద్రశేఖర్ రిజిస్టర్ మేరేజ్ చేసేసు కున్నాం! కనీసం, ఆశీర్వదించడమైనా చేస్తారేమోనని మా ఇంటికి వచ్చాం!

'నీతో సర్వ సంబంధాలు తెంచుకున్నాం! ఇక ఈ గడప తొక్కవద్దు!' అంటూ స్పష్టంగా ముక్తకంఠాలతో చెప్పారు అమ్మ, నాన్న, అన్నయ్య!

చంద్రశేఖర్... .అబ్బే! ఇంకా చంద్రశేఖరేమిటి మా శ్రీవారు...చాలా కోప్పడ్డారు.. అవునుమరి! ఎంతైనా అవమానానికి పురుషుడెలా తట్టుకుంటాడు? వెంటనే బయల్దేర్దాం! ఆయన గుమాస్తా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేశారు! అంతక్రితమే ఇక్కడ (అలహాబాదులో) ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం ఆర్డర్సు వచ్చాయిలే! అందేత 'జై పరమేశ్వరా!' అని జెండా ఎత్తేశాం!

అవునుగానీ! నువ్వు చెప్పు భారతీ! ఏం తప్పు చేశాను! అంత కఠోరంగా శాసించారు! పోనీలే! వారి అనురాగంలో అమ్మావాళ్ళు అలాగ దూరంగా తరిమినా, నాకు బాధ కలగడంలేదు! ఆయన నన్నెంతో ప్రాణంగా చూసుకుంటున్నారు! ఇక ఇంతకంటె నాకు కావలసిం దేముంది భారతీ! చిన్న ఇల్లు, చిన్నసంసారం, వారికి వచ్చే జీతం నూట ఎనభై రూపాయలే అయినా, నాకిది స్వర్గంగా ఉంది! ఇంతకంటె ఏ భోగాలు, భాగ్యాలు ఎవరి పెట్టుపోతలు, ఆదరణలు నాకక్కర్లేదు!

అన్నట్లు ఈసంగతి తెలుసా? కళ్యాణి, అత్తవారింటి జీవితం అధోగతిగా ఉందిట! అది నాపెళ్ళికి అభినందనలు తెలుపుతూ వ్రాసిన ఉత్తరంలో వ్రాసిం దీసంగతి! దాని భర్త సుధాకర్ బొత్తిగా, నోట్లో నాలిక లేని వాడుట! భార్యనెలా చూచుకోవాలో తెలిసినా, తెలియనట్లుండే మెత్తనివాడుట! ఇంకా ఏమేమిటో రాసింది. 'సంసారంలో, అలాటి కలతలు అనుక్షణము ఎదురౌతూంటే, సహించడం కష్టం' అంటూ వ్రాసింది కళ్యాణి! కొన్ని నిజాలు ఉండవచ్చు! కాని, మన కళ్యాణి మనస్తత్త్వం నీకు తెలుసుగా? మధ్య తరగతి కుటుంబంలో పుట్టిందన్నమాటేగాని, ఒక్కర్తే సంతానం అవడంవల్ల, ఎంత గారాబంగానో పెంచారు వాళ్ళమ్మా, నాన్నాను! నీకుగుర్తుందా? మనం ముగ్గురం స్కూల్‌ఫైనల్ చదువుతుండగా ఓ రోజు.. నువ్వే టెరిలిన్ చీర కట్టుకువచ్చావు! రోజ్ కలర్‌ది కదూ? 'మానాన్నగారు మద్రాసంతా గాలించి పట్టుకువచ్చారిది! టెక్‌శ్చర్‌లోగాని, ఖరీదులోగాని దీనికి సాటి ఇంకోటి లేదు!' అనేశావు నువ్వు!

వెంటనే కళ్యాణి గర్జించింది: 'ఇంతకంటె మంచివి బోలెడన్ని ఉంటాయి! కావాలంటే కొని, కట్టుకుని చూపిస్తాను!' అంది.

అంతపనీ చేసింది కూడాను! ఆనెల వాళ్ళనాన్నగారిని వెంటబెట్టుకుని మద్రాసు వెళ్ళి, ఆకాశం కలర్ టెరిలిన్ చీర కొనుక్కుని వచ్చింది! తరవాత మద్రాస్ వెళ్ళి రావడానికి, చీరెకు రెండువందల రూపాయలు అప్పు తేవలసివచ్చిందని వాళ్ళమ్మ నెత్తినోరు బాదుకుంటే మాత్రం కళ్యాణి ఖాతరు చేసిందా!

ఇలాంటి మూర్ఖపు పట్టుదల; మరీ సున్నితమయిన మనస్తత్త్వం, ఒంటెత్తు గుణము ఉన్నవాళ్ళు, సామరస్యంతో జీవితయాత్ర సాగించడం కష్టం! అవునా?

అదుగో! నవ్వుతున్నావు! అప్పుడే అరిందాలా ఎన్నో కబుర్లు చెబుతున్నానని కాదూ?

మరి నువ్వెలా ఉన్నావ్? మీ శ్రీవారు..ఆనంద్‌గారు. సారీ..సాక్షాత్తు, మీబావగారు ఎలా ఉన్నారు? భారతీదేవి సౌందర్యారాధనలో, అనురాగరుచిలో మునిగి తేలుతూ తనని తాను మరిచి ఉండాలి! వ్యాపారం మూల పడలేదుకదా? పడితే మాత్రం ఏం? ఇద్దరి కిద్దరు బంగారు పిచికలు!

''ఈ నా జాబు చేరేసరికి, నువ్వెలా ఉంటావో చెప్పనా? ఆనంద్... అహా, మీవారు, నువ్వు రేడియో దగ్గర కూర్చుని ఉంటారు! హాలు ద్వారానికి కట్టి ఉండే రోజ్ నైలాన్ తెర, కిటికీలకుండే లేత నీలం జార్జెట్ తెరలు, కింద పరిచి ఉన్న రంగురంగుల కాశ్మీర్ తివాచీలు, తూర్పు కిటికీలోనించి చురుకు చురుకుగా వస్తున్న సూర్యకిరణాలతో తళతళలాడుతూంటే, రంగురంగుల ఇంద్రధనుస్సుల అందాల లోకంలో.... స్వర్గంలో మైమరిచి ఉంటారు! హఠాత్తుగా నీకు గుర్తు వస్తుంది, మాంచి ప్రోగ్రాం ఏదో రేడియోలో ఉందని! నువ్వా స్టేషన్ పెట్టేస్తావ్ చిలిపిగా. శ్రీవారు మరో స్టేషన్‌కి తిప్పేస్తారు! ఉక్రోషంతో మళ్ళీ నువ్వు రేడియో మీద చెయ్యి వేస్తావ్! మీ శ్రీవారు ఆ కోమలమైన చెయ్యి అల్లాగే నొక్కి పట్టుకుంటారు! నీ అందమైన కళ్ళల్లో, ఎర్రని కోపం, ఆయుని కన్పిస్తుంది! తప్పించుకోవాలని, పట్టు విడిపించుకోవాలని చూచినా సేతరం కాదు! రెండు స్టేషన్ల మధ్య, రేడియో ముల్లు నిలిచిపోయి, అర్థం కాని శబ్దాలేవో ప్రసారం చేస్తూంటుంది! అబ్బే! అది మీ చెవి కెక్కదు!

''నా ఉత్తరం పట్టుకు వచ్చిన మీ పోలాయ్ ఆ దృశ్యం చూచి, లోపలికి వెళదామా? వద్దా? అనే మీమాంసలో కొట్టుమిట్టాడతాడు, నిముషంసేపు!

ఎల్లాగో నువ్వు ద్వారంకేసి చూచి, పోలాయ్‌ని చూచి, నీ మాటల్ని అణిచివేస్తున్న పెదవుల్ని బ్రహ్మప్రయత్నం మీద పక్కకు నెట్టి, ''పోలాయ్''అని గలుగుతావు!

అప్పటికిగాని, మీవారు ఇహలోకంలోకి రారు! తీరా వచ్చాక, పోలాయ్ ముందు బయట పడిపోవడం ఇష్టం లేక, లేనిపోని గాంభీర్యం తెచ్చిపెట్టుకుంటూ, ఏదో పని ఉన్నట్లు, పక్కగదిలోకి జారుకుంటారు! మరి నీకు తప్పదుగా! ఎలాగో ముఖం దాచుకుంటూ, శ్రీవారు వేసిన ముద్రల్ని తుడుచుకుంటూ ఉత్తరం అందుకుంటావ్! పోలాయ్ తెలివిగలవాడన్నావుకదూ? అందుకే వాడు పరిస్థితి గ్రహించి తప్పుకుపోతాడు!

తిన్నగా నేను గుర్తుకు వస్తాను! . . .

సరే.... మీ ప్రణయసామ్రాజ్య పరిధిలోనుంచి కాస్త ఇవతలికి వచ్చినప్పుడు, ఈ బాల్యస్నేహితురాలికి చిన్న ఉత్తరం ముక్క వ్రాసి పడెయ్! ఉంటాను మరి!

నీ

భవానీశేఖర్.

* * * *

ఉత్తరం చదివి, గట్టిగా నిట్టూర్చింది భారతి! పిచ్చి భవాని! పెళ్ళాడింది! తన బ్రతుకు ఆనందమయం



నవోఢ

చిత్రం — వాణి (కాకినాడ.1)

చేసుకోగల వివేకం ఉంది భవానికి! అంతవరకు బాగానే ఉంది! కాని, తను గురించి, తన దాంపత్యజీవితాన్ని గురించి ఎన్నెన్ని ఊహాగానాలు చేస్తోంది! ఎంత తియ్యగా దృశ్యాలు కల్పించుకుంటూంది? ఎలా వ్రాసింది? అబ్బ! భవాని చిత్రించిన దృశ్యం తన జీవితంలో ఏనాటికయినా నిజమౌతుందా?

చుట్టూ చూచింది భారతి! భవాని వ్రాసిన వాతావరణం వర్ణన అక్షరాలా నిజమే! కాని ఆ ఇంద్రధనుస్సు లాంటి ఈ స్వర్గంలో భవాని వ్రాసిన ప్రణయ వ్యాపారాలుకూడా లేవు! అభాగం అలా వెలితిగా, నల్లగనే మిగిలిపోయి ఉంది. అది భర్తీ అవుతుందనే ఆశ కూడా

[తరువాయి 15 వ పేజీలో]

పవనినిర్మల ప్రభావతి

# వక్రరేఖలు

( 9 వ పేజీ తరువాయి)

కలగడం లేదు!

"టంగ్. . . ."

తుళ్లిపడి చూచింది భారతి! బెడ్‌రూంలోనుంచి... బహుశః అగరువత్తుల గ్లాస్ కింద పడి ఉంటుంది! అంటే ఆనంద్ నిద్ర లేచాడన్నమాట! గబగబా లేచి వెళ్లింది భారతి!

సోఫాలో బోర్లా అస్తవ్యస్తంగా పడుకుని, నిర్లక్ష్యంగా కాళ్లు పైకి, కిందికీ ఊపుతున్నాడు ఆనంద్! కాస్త దూరంలో టీపాయ్ మీదినించి కిందికి దొర్లిన అగరువత్తుల గ్లాసు పందిరిమంచం దగ్గిరగా దొర్లాడుతూంది!

"ఉదయం తొమ్మిదిన్నర కావొస్తూంది. ఇక లేస్తారా?" భారతి మెల్లిగా భర్త తల నిమురుతూ అన్నది.

నిర్లక్ష్యంగా తల పైకెత్తి చూచాడు ఆనంద్!

ఎంత అందమైన కళ్లు, ముఖము అయినా, అలా ఎర్రగా, అలసటగా మారితే ఎలాగో ఉంటుంది! చిందరవందరగా ముఖంమీద పడుతున్న క్రాపు అతని ముఖాన్ని, కొంతవరకు మాత్రమే మరుగుపరచగలిగింది.

"ఏమంటున్నావ్?" మెల్లిగా అడిగాడు ఆనంద్!

"చాలా పొద్దెక్కింది. ఇక శ్రీవారిని నిద్ర లేవమంటున్నాను.." నవ్వుతూ అంది భారతి.

"అంత రాచకార్యాలేమున్నాయో?"

"ఏమీ లేకున్నా, కనీసం పళ్లు తోముకోవడం, ఫలహారం పుచ్చుకోవడం, స్నానం చేసి బట్టలు మార్చుకోవడంలాంటి అవరోధాలు కొన్ని ఉన్నాయిగా!"

"ఊహూఁ! నాకిప్పుడు లేచే ఓపికా లేదు! పళ్లు తోముకోనూలేను! బెడ్ కాఫీ పట్టుకురా!"

"ఇప్పుడా! పదిగంటలుకావస్తూంటే బెడ్‌కాఫీయా" భారతిలో సహనం నశించి పోతూంది.

"ఊఁ ఇప్పుడే! అలా ఆశ్చర్యపోతావేం? బెడ్‌కాఫీ తాగడం తప్పంటావా?"

"అబ్బే! తాగుడుకూడా తప్పుకాదు మీ ఉద్దేశ్యంలో! కానీ, నాకిలాంటి పద్ధతులంటే అసహ్యం! ఎంత శ్రీమంతులమయినా కావచ్చు! కాలు కదపకుండా కావలసిన వస్తువులన్నీ మన దగ్గిరకే నడిపించగల సామర్థ్యము, తాహతు మనలో ఉండి ఉండవచ్చు! కాని, మానవులకు అవసరమైన ఆరోగ్యవిధులను కొన్నిటినైనా అనుసరించకపోవడం అసహ్యం కాదా?"

"ఇంతకి నువ్వనేదేమిటి?" అసహనంగా ప్రశ్నించాడు ఆనంద్.

"పళ్లు తోముకోండి! కాఫీ పట్టుకువస్తాను! ఇదుగో, మీరింత ఓపిక లేనివారు కాబట్టే, బెడ్‌రూం పక్కనే బాత్‌రూం కట్టించేశారు మామయ్య! ఒక్క అడుగు నడవండి. బ్రష్షు, టూత్‌పేస్టు, సోపు అన్నీ అక్కడే అమిర్చాను. ఊఁ, ఇదిగో, నా చెయ్యి పట్టుకుని నడవండి!. . ." భారతి నవ్వులూ వచ్చి, ఆనంద్ చెయ్యి పట్టుకుంది!

ఒక్కసారిగా విదిలించి కొట్టాడు!

"ఈ వెర్రివేషాలు నా దగ్గిర వెయ్యకు భారతీ! నీ కింత పట్టుదలయితే నాకేనా లేనిది? పో! కాఫీ పట్టుకురా!"

పేలవంగా నవ్వింది భారతి.

"నాకేం పట్టుదల బావా! అహఁ పొరబాటు. పట్టుదలెందుకండీ నాకు? పళ్లన్నీ వచ్చాక, పసిపిల్లలకయినా పళ్లు తోముకోకుండా ఏదీ తినడానికి, తాగడానికి ఇవ్వరు పెద్దవాళ్లెవరైనా! అలాటిది అన్నీ తెలిసిన మనం. . . ."

"ఈ ఉపన్యాసాలు చాలుగాని, కాఫీ తెస్తావా లేదా?"

భారతి క్షణంసేపు భర్త ముఖంలోకి చూచింది. తీవ్రంగా ఉన్న ఆ మొండిపట్టుదల అంతా అర్థమయిపోయిందామెకు! మరి కాస్సేపు తను మౌనం వహిస్తే, కాఫీ తాగకుండానే వెళ్లిపోతారు! ఇక ఈ పూట భోజనానికి కాదు సరికదా, రేపయినా ఇంటికి వస్తారనేది అనుమానమే! ఏ క్లబ్బులోనో, ఏ స్నేహితుడి ఇంట్లోనో, ఆ రెండు కాకుంటే, ఏ హోటల్‌రూంలోనో రెండు మూడు రోజులు గడిపేస్తారు! అందరికి ఫోన్‌చేసి కూపీ తీసి, జాడ తెలుసుకుని వెళ్లి, బతిమాలుకుని, ప్రార్థించి కారులో కూర్చోబెట్టుకుని రావలసిన దుర్గతి తన కెన్నిమార్లో పట్టింది గతంలో! అంత రభసా ఎందుకు!

"మణీ! మణీ! అయ్యగారు లేచారు! కాఫీ, టిఫిను పట్టుకురా!" కేక వేసింది భారతి.

మణి ట్రేలో కాఫీ, టిఫిను పట్టుకువచ్చి, టీపాయ్‌మీద పెట్టి వెళ్లిపోయాడు.

"ఇంకా నువ్వు తీసకోలేదూ?" రెండో కాఫీ కప్పు, ఫలహారం ప్లేటు చూస్తూ అడిగాడు.

"ఊహూఁ!"

"పతివ్రతా లక్షణం కాబోలు!" ఆనంద్ నవ్వుతో గది ప్రతిధ్వనించింది!

"ఎలా అయినా అనుకోండి! దయచేసి కాస్త మొహం కడుక్కోండి! ఇదుగో, బేసిన్, నీళ్లు, టవలు ఇక్కడికే పట్టుకువచ్చాను!"

ఆనంద్ వినిపించుకోకుండా గబగబా కాఫీ తాగి వెయ్యడం మొదలుపెట్టాడు.

ఉసూరుమని నిట్టూర్చింది భారతి! మొరటు నాటి ఆలోచన! పోని ఉద్ధాలకుని భార్య చండికలాటి అపస్వ మేనా బాపని!

"మీరు స్నానం చెయ్యవద్దులెండి! వేరే డ్రస్సు



జగత్కుటుంబి

చిత్రం — కె వి దుర్గాప్రసాద్ (విజయవాడ-4)

స్తాను. వేసుకుని వెళుదురుగాని..." అంది భారతి నవ్వుతూ.

"పిచ్చి భారతీ! ఈ నీ బావ మనసుకునేంతటి తెలివితక్కువవాడు కాడు! అలాగే నీ ఇష్టమే కానియ్! డ్రెస్ తీసిపెట్టు!" ఆనంద్ నవ్వుతూ బాత్‌రూంవైపు సాగిపోయాడు. అయిదు నిముషాల తరవాత ముఖం, కాళ్లు! చేతులు మాత్రం శుభ్రం చేసుకువచ్చిన అతణ్ణి చూచి, తల వంచుకుంది భారతి! ఆమె తీసి పెట్టిన డ్రెస్ వేసుకుని, వెళ్లిపోయాడు ఆనంద్.

కాంపౌండ్ గేటు దాటి మలుపు తిరిగి, దూసుకు పోతున్న కారుకింద పడి నలిగిపోయినా తన కింత బాధ ఉండదేమో ననిపించింది భారతికి! పీడలలా సాగుతున్న తన జీవితమును గురించి ఎంత పిచ్చిగా, ఎంత మధురంగా ఊహించుకుంటూంది భవాని! పిచ్చిగా నవ్వుకుంది భారతి!

● ● ●

"ఒక బాధ్యత వదిలిందన్న తృప్తేకాని, మరో బరువుకూడా నెత్తిన పడుతుందన్న ఊహే లేకపోయింది! నాకు బట్టలు చిరిగిపోతే అనుకునే నాథుడు లేడు!.... కాని ఊరికే లిపి కూర్చునేవాళ్లకి, డజన్లకొద్దీ కొని పడేస్తూంటారు. . ."

కళ్యాణి వాగ్బాణాల చివర నిల్చి ఉన్న వ్యక్తి ఎవరో పోల్చుకోవడాని కెంతోసేపు పట్టలేదు సుధాకర్‌కు.

"ఏమిటి చెప్పురాలేదు, వదినా! ప్రభాకరన్నయ్య పట్టుకువచ్చాడు రెండు చీరలూను." మీనాక్షి కంఠస్వరంలో జాలి స్పష్టంగా వినిపిస్తున్నాయి!

"కల్యాణీ" రాస్తున్న ఫైల్ పక్కన పడవేసి పెద్దగా అరిచాడు సుధాకర్.

"అదుగో! అప్పుడే ఆయనగారు మండి పడు

---

చూసి వికటాట్టహాసం చేసింది! నాకు కోపం వచ్చి 'పిచ్చిదానిలా నవ్వుతున్నావెందు'కని నిలవేసి అడిగాను.

"దానికి నా అంతరాత్మ 'ఓరి చచ్చు సన్యాసీ! మంచి యౌవనంలో ఉన్న అందమైన ఆడది చీకట్లో ఒంటరిగా నీదగ్గిరకి వస్తే, మంచి వయస్సులో ఉన్న నువ్వు ఆ బంగారం లాంటి అవకాశాన్ని జారవిడిచావు! నగలతోబాటు ఆమె యౌవనాన్ని కూడా దోచుకోక పోయావా?' అని అంది."


తాతగారు తన ఉపన్యాసం ముగించి కూర్చున్నారు.


అతిథులతోపాటు మంత్రిగారు కూడా ఆయన చెప్పిన ఉపన్యాసంలోని సారాంశాన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నారు! ★


లిటిల్స్
గ్రైప్ వాటర్
పసిపిల్లలకు ఆదర్శప్రాయమైనది


విరేచనములకు, కడుపు ఉబ్బరమునకు, కుట్టుకు మరియు పండ్లు మొలచునపుడు కలుగు విరేచనమునకు తగినదని తెలివిగల తల్లులు ఎవరైనను ఒప్పుకొనుచున్నారు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మసూటికల్స్ లిమిటెడ్
మద్రాసు-2
LOS 533
LOS (TE)-533



ASP-MICO-8



సిసలైన
మైకో
ఫిల్టర్ ఇన్సర్టులు
మీ ఫ్యూయల్ ఇంజక్షన్ ఎక్విప్‌మెంటును రక్షించగలవు.
MICO
LICENCE BOSCH
® రిజిస్టర్డు ట్రేడ్ మార్కు
మోటారు ఇండస్ట్రీస్ కంపెని లిమిటెడ్, బెంగళూరు
అనుమతిపొందిన ప్రతినిధులు :
దుర్గా డీసెల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ.
నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్స్, కాశేశ్వరరావు రోడ్, బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ-2.
పైనీర్ ఆటోమొబైల్స్, ట్రంకురోడ్, గుంటూరు-1.
శ్రీరామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్., పోస్టుబాక్సు నెం. 42, కాకినాడ.


# వక్రరేఖలు

తున్నారు! నేనిప్పుడేమన్నానని? అయినా నెత్తిన నీళ్ల కుండ ఉంటుంది మీనాక్షి నీకు!. ." కల్యాణి గబగబా లోపలికి వెళ్లిపోయింది! సుధాకర్ తలపట్టుకుని కూర్చున్నాడు.

సాయంత్రం ఆఫీసునించి వచ్చేసరికి, మళ్లీ రగడ వినిపిస్తోంది!

"మీనాక్షికి కొత్త దుద్దులు చేయిస్తున్నారట గదత్తయ్యా? మీనాక్షి పెళ్లికోసం చేసిన అప్పు అలాగే ఉంది! డబ్బుకి కటకటగా ఉందని మీకూ తెలుసు గదా? ఎవరికి వా రిలా దుబారా చేస్తూంటే ఎలా చావాలి మగవాడు?"

పార్వతమ్మ గొణిగింది. "అందరి చెవులకి కొత్త రకంవి ఉన్నాయని అఘోరిస్తూంటే, కూలి ఒక్కటే గదా అని, పాతవి మార్పిస్తున్నాను! కాకపోయినా కండకి లేని దురద కత్తిపీట కన్నట్టు, సుధాకరం ఇస్తూంటే, మధ్య నువ్వు బాధపడడం ఎందుకు?"

"ఎందుకా? చివరి కిలా అప్పులపాలు చేసి, ఎవరి దారిని వారు మహారాజుల్లా ఉంటే, మా సంసారం గతే మౌతుందో అంతుపట్టక. అందుకు....!"

"కల్యాణీ!" సుధాకర్ గర్జించాడు.

"అవును! నే నేమాటన్నా తప్పే! నా మెళ్లో గొలుసు తెగి, ఆర్నెల్లు అయింది! అతుకు పెట్టించే దిక్కు లేదు! నేను నోరు తెరిస్తే, తలోకవేపు పులుల్లా పడ తారు...."

"చూడు కల్యాణీ! మీనాక్షి ఇక ఇక్కడెంతో కాలం ఉండదు! శ్యామ్‌కి ఇంకో ఆరు నెలల్లో ట్రెయినింగ్ పూర్తయిపోతుంది! బి.ఇడి. డిగ్రీ వచ్చేస్తుంది! ఎక్కడో ఉద్యోగం చూచుకుని మీనాక్షిని వెంటబెట్టుకుని వెళ్లిపోతాడు! ఒకవేపు చదువు! మరోవేపు తన తలిదండ్రులు మా మీనాక్షిని కష్టపెడతారేమోననే భయం! ఎటు పాలుపోని స్థితిలో మీనాక్షిని ఇక్కడ ఉంచాడు శ్యామ్. ఉద్యోగం వచ్చిన మరు నిమిషంలోనే మనం ఉంచుమన్నా ఉంచడు తెలుసా?" సుధాకర్, రాత్రి కల్యాణికి చెప్పాడు.

కల్యాణి మారు పలకలేదు.

"మీనాక్షికి మాత్రం ఇక్కడ ఉండాలని ఉండం టావా? ఏ స్త్రీకయినా వివాహమయిన మరుక్షణం నించి, భర్త బాహువుల్లో ఒదిగిపోవాలనే ఉంటుంది! కాని, చెల్లాయేం చేస్తుందీ? సగం చచ్చి ఉంటూంది! ఉదయం నా చేతికి పోస్టు చెయ్యమని కవరొకటి ఇచ్చింది.

"అది దాని భర్తకి వ్రాసుకున్న జాబు! ఎందుకనో నాకు, ఆవేశంలో మీనాక్షి అలగాడి కేమేమిటో వ్రాసి ఉంటుందని భయం వేసింది! ఎంతోసేపు, చదవాలా, వద్దా అని సంశయిస్తూనే, చదువుదామనే నిర్ణయానికి వచ్చాను. కేవలం వాళ్ల ప్రణయ రహస్యాలు తెలుసుకుందామనే కుతూహలంతో కాదు, తొందరలో మీనాక్షి రాసిన జాబు చదువుకుని శ్యామ్ చదువు పాడుచేసుకుంటాడేమోననే భయంతో మాత్రమే! ఇదుగో చదువు! కల్యాణితో నువ్వు చదివినట్టు చెప్పకు. రేపు

నేనే దానికి చెప్పి స్థిమిత పరుస్తాను.."

సుధాకర్ కవరు ఇచ్చాడు.

"ఎన్నాళ్ళిలా నేనిక్కడ ఉండడం? కల్యాణి వదిన వాగ్బాణాలతో నా మనసు రక్తసిక్తమై పోతూంది! మీతోబాటు బయలుదేరి వస్తానని మొత్తుకున్నా నా రోజు! 'మా అమ్మ, నాన్నల సంగతి. నాకు తెలుసు మీనా! అసలే కష్టం తీసుకోలేదని కోపంగా ఉన్నారు! దానికి తోడు నేను లేకుండా, నువ్వు వాళ్ళ దగ్గిర ఉండడం సంభవిస్తే, నామీద కోపమంతా, దానికి కారకురాలవయిన నీమీద (వాళ్ళ ఉద్దేశ్యం ప్రకారం తప్పులన్నీ కోడలివి!) నాలుగింతలుగా చూపిస్తారు! అదీగాక, నాకా ఉద్యోగం లేదు! సరదా సంతోషాల మాట అలాగ ఉంచినా, కనీసం ప్రతి దమ్మిడికి మా నాన్నని, అమ్మని అడగవలసిన అవస్థ నీకు కలిగించడం నాకు సమంజసంగా తోచడం లేదు! మీ పుట్టింట్లో అయితే, శారీరికంగా, మానసికంగా కూడా చనువు, సుఖము రెండు ఉంటాయి. ఇక మనిద్దరి విరహము అంటావా? ఏం చేస్తాం? కొన్నాళ్ళు. . . . భరించాలి మరి. . . అప్పుడప్పుడు వస్తూంటానుగా?' అన్నారు. మీరు చెప్పింది నబబు కాదనను. కాని, మా పుట్టింటి విషయంలో చాలా అపోహ పడ్డారు మీరు. బహుశః వివాహమయిన తరవాత ఎక్కువ కాలం పుట్టింట్లో ఉంటే, ఏ ఆడదానికయినా ఇంతేనేమో!

"ప్రభాకరం అన్నయ్య తనకి, చదువు కోసం సుధాకరం అన్నయ్య పంపించే డబ్బులో, తన ఖర్చులు తగ్గించుకుని, సెలవులకి వచ్చేటప్పుడల్లా, నాకు చీరెలో, రవికెలో తెస్తాడు. చిన్నన్నయ్య అలాగ దుబారా చేస్తున్నాడనీ, నేనేదో అడిగి కొనిపించుకుంటున్నాననీ వదిన బాధ! పెద్దన్నయ్య సంగతి మీకు తెలుసుగదా? అమృతం కురిపిస్తాడు. ఎప్పటికప్పుడు నే బాధపడినప్పుడల్లా! "మీనాక్షీ! మీవదిన సంగతి నీకు తెలియదూ? మాట దురుసుతనం ఎక్కువ! గారాబంగా పెరిగింది! తన మాటకి అడ్డు లేకుండా జరుపుకుంటుంది. మన పరిస్థితులు, ఆర్థికమయిన ఇబ్బందులు అల్లాగే వచ్చాయి. ఆ ఆక్రోశం అలా అనుకోకుండా వెల్లడిస్తుంది! నువ్వు బాధ పడవద్దమ్మా! నేనున్నానుగా! నీకేం కావాలన్నా, మీ వదినతో చెప్పక్కర్లేదు. నాతో మాట మాత్రం అను చాలు! ప్రభాకరానికి ఈ సంవత్సరంతో బి. ఎస్‌సి. పూర్తి అవుతుంది. వాడు కూడా ఏదో ఉద్యోగం చూచుకుంటాడు. మీవారికీ చదువు అయిపోతుంది. కాస్త ఓర్చుకోవాలి. . ." పెద్దన్నయ్య అలాగ చెబుతూ, నా తల నిమురుతూంటే, 'అనవసరంగా వదినని ఎందుకలా తిట్టుకున్నానా?' అని ఎంతగానో పశ్చాత్తాపపడిపోతాను! కాని, ఏం లాభం? మరు నిమిషంలోనే ఏదో ఓ సాకుతో కల్యాణి వదిన హాలాహలం వర్షిస్తుంది!

"నీకు తెలియదు! కోడలిని నలుచుకుని తినడమనే విద్యలో ఆరితేరిన వాళ్ళు మా అమ్మ, నాన్న!" అంటారు మీరు. కాని, స్వానుభవంతో చెబుతున్నాను. అత్తగారిల్లు నరకమయినా, స్వర్గమయినా, అత్తమామలు రాక్షసులయినా, భర్త యముడయినా వివాహిత స్త్రీకి అత్తిల్లే స్థానం! పుట్టినింట్లో నానా మాటలూ పడడంకంటె, అత్తగారింట్లో అష్టకష్టాలూ పడవచ్చు. లేదా అక్కడే పడి చావవచ్చు!. . . కనీసం మానసిక తృప్తి అయినా మిగులుతుంది!

"ఇక ఇక్కడ ఒక్క క్షణం ఉండలేను! మీరు వెంటనే వచ్చి నన్ను అత్తగారూ వాళ్ళ దగ్గిర దిగబెట్టి వెళ్ళండి! ఇంతకంటె, ఇంకేమి వ్రాయలేను! బయలుదేరి వస్తారు కదూ? నన్ను వెంట బెట్టుకుని వెడతారు కదూ?

మీ రాక కోసం వేయి కన్నులతో  
ఎదురుచూస్తున్న  
మీ  
మీనాక్షి."

సుధాకర్ గాఢంగా నిట్టూర్చాడు.

"చదివావు కదూ? ఎంత బాధ పడుతూందో చూచావా? నామాట విను. ఇక రేపటినించి ఏ విషయంలోను మీనాక్షిని బాధించకు. ..."

చర్రుమంది కల్యాణి, చేతిలో ఉత్తరం భర్తపైన గిరాటు వేస్తూ. "నేనేం బాధపెడుతున్నానని నాకు మీ రీ బోధలు చెయ్యడం? ఆవిడ భర్తకి రాసుకోడం బాగానే ఉంది! మీనాక్షి పెళ్లికి చేసిన అప్పు అలాగే ఉందా? మరిది ప్రభాకర్ చదువు కోసం కొంత అప్పు చేస్తున్నారా? మీరు ఎంతగా రాత్రింబగళ్ళు కష్టపడినా, వచ్చేది రెండువందలకు మించడం లేదు కదా? ఇలాగ ఎవరికి వాళ్ళు ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెడుతూంటే, ఎలాగ సహించడం?"



'మధురా నగరికి'

చిత్రం—ఆర్. ఎల్. బర్డే (మదరాసు-1)

"అవన్నీ నీకెందుకు? సర్దుకుపోయేవాణ్ణి నే మన్నా ముగా?"

"అంటే ఎవ రెంత దుబారా చేసినా ఫరవాలేదన్న మాట! ఆ మాట చెప్పారుకారేం? నేనూ నా ఇష్టం వచ్చినట్లు షాపులో ఖాతాపెట్టి, చీరెలు, జాకెట్లు, ఫాన్సీ వస్తువులు కొనేస్తాను రేపటినించీ. . ."

"కల్యాణీ!" సుధాకర్ నుదుటి మీద చేత్తో కొట్టుకున్నాడు.

"ఆ రాయికన్నా అర్థమౌతుందేమోగాని, నీకు మాత్రం చెప్పలేను. . ."

పక్కన పడుకుని ఉన్న కల్యాణి శ్వాస విషసర్పం విడిచే బుసలా అనిపిస్తూంది సుధాకర్‌కు! వెంటనే లేచి వెళ్ళి పడక్కుర్చీలో పడుకున్నాడు!

ఎన్నో రాత్రులు ఇలా అశాంతితోనే గడిచి పోతున్నాయి. శారీరికంగా దగ్గిరగా ఉన్నా, కల్యాణీ, సుధాకర్‌లు మానసికంగా దూరం అవుతున్నారు. . .

* * * *

"చిటపట చినుకులు పడుతూ ఉంటే,

చెలికాడే సరసన ఉంటే. . ." ఆ హాయి ఎంతో బాగుంటుందని వర్ణించాడొక కవి..... అది ఎంత నిజమో స్వానుభవంలో అర్థమౌతూంది. . . కదూ?"

మురిపెంగా భవాని బుగ్గలు స్పృశిస్తూ అడిగాడు చంద్రశేఖర్! అరమోడ్పు కన్నులతో, ఏవో లోకాల్లో విహరిస్తూ, మత్తుగా చూచింది భవాని భర్త వేపు.

# బాలలం!

## నిర్మల

**బాలలం** బాలలం! భరతమాత బిడ్డలం!  
బాలలం బాలలం! భావి భరత పౌరులం!  
వీరులం, వీరమాత ఝాన్సిరాణి బిడ్డలం!  
ధీరులం, జాతినేత గాంధితాత మనుమలం!  
దేశభక్తి కలిగిఉండి, దేశసేవ చేసెదం!  
జన్మభూమి కొరకు మేము ప్రాణమయిన ఇచ్చెదం!  
పేద, ధనికులనెడు వర్గభేదమెందు చూపబోం!  
వర్గరహితసంఘ మవని విలువ నడుముకట్టెదం!  
ప్రేమ, జాలి కలిగిఉండి, సంఘసేవ చేసెదం!  
పేదవారి బాధలందు సాయపడుచునుండెదం!  
గురువులందు భక్తి కలిగి, దీక్షతోడ చదివెదం!  
విశ్వశాంతికొరకు మేము దేవుని దయవేడెదం!  
అంటరానితనము మమ్ము నంటకుండ మెలిగెదం!  
స్వయంశక్తితోడమేము జీవయాత్ర గడిపెదం!  
కృత్యనిర్వహణమునందు స్వానుభవముపొందెదం!  
స్వానుభవమువలన వేగ పనుపులన్ని నేర్చెదం!  
ప్రాతిపదిక విద్యబాగు, అవనియంత చాటెదం!  
భావి భరత భాగ్య నౌక బాగుగాను నడిపెదం!  
బాలలం! బాలలం! భరతమాత బిడ్డలం!  
బాలలం బాలలం! భావి భరత పౌరులం!

## ఫోటోగ్రాఫర్లకు విజ్ఞప్తి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం పరిశీలనకు ఫోటోలు పంపేవారు ఈ దిగువ సూచించిన అంశాలు గమనించాలని కోరుతున్నాము:

1. ఫోటో ప్రింట్లు మాత్రమే పంపాలి. నెగటివ్‌లు పంపరాదు.

2. గ్లాస్ పేపరు ప్రింట్లు పంపడం మేలు.

3. సైజు: కనీసం 2½ అం.×3½ అం. 10 అం.×12 అం. కు మించరాదు.

4. ఫోటోలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2' కు పంపవలసి ఉన్నది.

5. ప్రచురణార్హం కాని ఫోటోలు తిరిగి పంపడానికి తగుమాత్రం తపాలా బిళ్ళలు ఉన్న, చిరునామా కలిగిన కవరు జతపరచవలసి ఉన్నది.

6. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యం కాదు.

ఫోటోగ్రాఫర్ల సహకారం సదా అర్థిస్తున్నాము.

ఎడిటర్




సంగీతం
సాహిత్యం-
విజ్ఞానం
వినోదం - భక్తి
ఈ కార్యక్రమాలు
సాయంత్రం
7-30—8·00
31 మీటరుపై వినండి
సువార్తవాణి


## వక్రరేఖలు

"భవానీ! నిజంగా నీకు మీ వాళ్ళందరు వెలివేశారని బాధగా లేదూ?" చంద్రశేఖర్ కంఠంలో అనురాగం తొణికిసలాడుతూంది.

బయట సన్నని జల్లు పడుతూంది. ఇంట్లో చల్లగా, చలిచలిగా ఉంది.

భవాని మెల్లిగా నవ్వింది.

"అలా నవ్వుతావేమిటి? నా ప్రశ్నకదా సమాధానం?"

"తల్లిదండ్రులు కని పెంచుతారు! వాత్సల్యం కురిపిస్తారు! అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఆదరణ చూపిస్తారు. కాని, భర్త సాన్నిధ్యంలో స్త్రీపై వాటి కన్నిటికీ అతీతమైన మధురానుభూతి పొందుతుంది. అది నిస్సందేహంగా, తల్లిదండ్రుల, బంధుజనులనించి వచ్చే రకరకాల మమకారాలకన్నిటికీ అతీతమైనదని స్వానుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. ఇక బాధ ఎందుకు?"

చప్పట్లు చరిచాడు చంద్రశేఖర్. "భేష్! భేష్! ముందుముందు రచయిత్రివి కాబోయే సూచనలున్నాయ్!"

"అలా వెక్కిరిస్తే నే సహించి మాట్లాడను!" భవాని బుంగమూతి శేఖర్‌ని వెర్రివాణ్ని చేసేస్తోంది.

"మాట్లాడవూ? ఎలా మాట్లాడవో చూస్తాను."

"అబ్బ! ఇలా సతాయిస్తే నే బ్రతకాలా? ఏద్దా?"

"పోస్ట్"

వరండాలో కేక విని ఇద్దరూ ఉలిక్కిపడ్డారు! చంద్రశేఖర్ మెల్లిగా నవ్వాడు, భవానిని వదిలేస్తూ "పానకంలో పుడకలంటే ఇలాటివే! ఉండు, జాబులేవో వచ్చినట్లున్నాయి! నాకెలాగు నా అనేవాళ్ళు లేరు. ఏమి వచ్చినా నీకే గదా?" అంటూ బయటికి వెళ్ళాడు చంద్రశేఖర్.

"పెద్ద కవరు వచ్చింది భవానీ నీకు! బరువును బట్టి చూస్తే, నవలికో, నవలో అయి ఉండవచ్చునని అనిపిస్తూంది.." చంద్రశేఖర్ కవరు చూపిస్తూ అన్నాడు.

"ఏదీ ఇలా ఇవ్వండి! భారతి దగ్గరనించి అయి ఉంటుంది. . ."

భవాని కవరు తీసుకోబోయింది.

"అంత సులభంగా ఇస్తానా? దగ్గిరికి వచ్చి తీసుకో.."

చంద్రశేఖర్ చెయ్యి పైకెత్తాడు.

"ఎలాగ? తాడిప్రమాణం ఉంటిరి! నా కెలాగ అందుతుందది?" భవాని ఉక్రోషం ఎక్కువైపోతూంది.

"నువ్వు మాత్రం తక్కువ తిన్నావా? అయిదడుగుల రెండంగుళాలు! దా! అందుకో!"

భవాని గబుక్కున వెళ్ళి లాక్కుంది!

"పోనీలే అని వదిలివేశానులే ఈసారికి!"

"ధన్యురాలిని. ." గబగబా రూంలోకి పరిగెత్తింది భవాని కవరు జాగ్రత్తగా చింపుతూ.

(సశేషం)

# వక్రరేఖలు

## జరిగిన కథ

భవాని, భారతి, కళ్యాణి చిన్ననాటి స్నేహితురాళ్ళు. ముగ్గురూ ఇప్పుడు కాపురాలు చేసుకొంటున్నారు. భారతి జీవితం ఆనందదాయకంగా ఉందని ఊహిస్తూ భవాని ఉత్తరం వ్రాసింది భారతిని అతిగా నిరాదరించి హింసిస్తున్నాడు అనంద్. కళ్యాణి భర్త సుధాకర్‌ను హింసిస్తూంది. భవాని, చంద్రశేఖర్‌ల దాంపత్య జీవితం మాత్రం చక్కగా సాగుతూంది ఆనంద్ పక్షవాతంతో మంచం పట్టాడు కళ్యాణి పుట్టిల్లు చేరింది. తిరిగి రమ్మని వ్రాశాడు సుధాకర్.

(క్రిందటి సంచిక తరువాయి)

భారతీ!"

"......."

"భారతీ!"

"వస్తున్నానండీ! ఏం కావాలి?"

"ఇదేమిటి? నేను నిల్చోలేకపోతున్నాను! ఈ చెయ్యి కూడా పైకి లేవటంలేదు!" ఆనంద్ కంఠస్వరంలో ఆందోళన, భయం తొంగి చూస్తున్నాయి.

భారతి నెత్తిన పిడుగుపడ్డట్లయింది. భర్త దగ్గిరికి పరిగెత్తుకు వచ్చింది. లేచి నిల్చోబోయి మళ్లీ మంచంమీదే కూలబడిపోయాడు ఆనంద్.

"నెలరోజులుగా మంచంమీదే ఉండడంవల్ల, కాళ్లు తిమ్మిరెక్కాయి కాబోలు! నేను సాయం పడతాను, లేవండి!"

భారతి ఆనంద్‌కు ఆసరాగా నిల్చుంది.

"ఊహుఁ కదల్లేకపోతున్నాను, భారతీ! నాకేమిటో భయంగా ఉంది! డాక్టర్‌కి ఫోన్ చెయ్యి!" నిస్పృహగా, నిస్సహాయంగా పడిపోయాడు ఆనంద్.

అరగంటలో డాక్టర్ ప్రతాప్‌కుమార్ వచ్చాడు.

"ఏమిటి, డాక్టర్?" కంగారుగా అడిగింది భారతి.

"పెరాలిసిస్!"

"అంటే?" భారతి భయవిహ్వల అయి, అరిచిన అరుపు గదిలో మారుమ్రోగింది!

"పక్షవాతం!" ప్రతాప్‌కుమార్ కంఠస్వరం కణికిపోతూంది.

"నిజంగానా, డాక్టర్? నాకు పక్షవాతం వచ్చిందా? ఇక లేవలేనా? లేచి తిరగలేనా?" ఆనంద్ దాదాపు ఏడుస్తూ అడిగాడు.

"మందులు వాడతాను."

డాక్టర్ మాటలకు అడ్డువస్తూ అంది భారతి "పోనిండి! మరెక్కడికి వెడితే నయమౌతుందో చెప్పండి! ఎంత ఖర్చయినా ఫరవాలేదు! తీసుకు వెళతాను." ఆమె కంఠస్వరంలో ఆందోళన, ఆవేదన, దృఢనిశ్చయము స్పష్టంగా వినిపించాయి ఆనంద్‌కు.

"ఆత్మస్తుతి అనుకోకుంటే ఒకటి చెబుతాను. ఎలాటి ప్రమాదభరితమయిన కేసులయినా నయం చెయ్యగలను నేను. చేశాను. నా శక్తివంచన లేకుండా ప్రయత్నించి చూస్తాను. నామీద నమ్మకం లేకపోతే, మీ ఆత్మతృప్తికోసం మరెక్కడికయినా వెళ్ళాలనుకుంటే నా కభ్యంతరంలేదు. కాని, ఇవే మందులు, ఇదే ట్రీట్‌మెంటు. ఆనంద్‌గారు మళ్లీ నడవగలగడం మాత్రం దుస్సాధ్యం! శరీరం పూర్తిగా శిథిలమైపోయింది!" డాక్టర్ స్పష్టంగా చెప్పాడు.

"అంతేనంటారా?" వెర్రిగా చూస్తున్న ఆనంద్ ఒక్కసారిగా పెద్దగా ఏడవడం మొదలెట్టాడు.

భారతి సజీవ శిల్పంలా నిలుచుండిపోయింది.

"ధైర్యం వహించాలి మీరిద్దరూ! నా శాయశక్తులా ప్రయత్నిస్తానంటున్నాను కదా?"

డాక్టర్ వెళ్లిపోయాడు. చేతుల్లో ముఖం దాచుకుని ఏడుస్తున్న భారతిని దగ్గిరికి పిలిచాడు ఆనంద్.

"భారతీ!"

"ఏమిటండీ?"

"అలా అనకు. నన్ను, 'బావా!' అను."

హఠాత్తుగా వచ్చిన ఈ మార్పుకు విస్తుపోయింది భారతి.

"అలాగే!"

"నాకు పక్షవాతం. అంటే ఇది ఇక నయం కాని జబ్బు! అయినా ఎప్పుడో ఇలాగే మంచంలో వేసే జబ్బు! కుడికాలు, కుడిచెయ్యి కదపలేకపోతున్నాను. ఇక నా జీవితం ఎలా జరగాలి, భారతీ?"

ఆనంద్ కన్నీళ్లు ఆగకుండా ప్రవహిస్తున్నాయి.

"అంటే మీ భయమేమిటో?" భారతి మెల్లిగా అతడి తల నిమురుతూ అడిగింది.

"నా వయస్సు చాలా తక్కువే. కానీ వయస్సుకు మించిన సుఖాన్ని ఒక్కసారిగా జుర్రేయాలనే తాపత్రయంతో, గర్వం కలిగించిన భరోసాతో, ఒళ్లు తెలియకుండా ప్రవర్తించాను, భారతీ. చివరికీ గతి పట్టింది. విన్నేవాడూ ముఖం పెట్టలేదు. సంతోషపెట్టలేదు. బహుశః నీ హృదయంలోని ఆవేదనే, ఇలా శాపంగా నాకు పరిణమించిందేమో? ఇక నా గతేమిటి?" ఆనంద్ పసిపిల్లాడిలా ఏడుస్తున్నాడు.

"మీ మనసులో మాటేమిటో నాకు తెలుసు. మీలో రాదనుకున్న మార్పు వచ్చింది. అదే చాలు నాకు. మిమ్మల్ని నా కంటిపాపలా కాపాడుకుంటాను. సరా? నామీద విశ్వాసం లేదా?" భారతి కన్నీళ్లతని హృదయాన్ని తడిపివేస్తున్నాయి.

"భారతీ! ఇదే కాబోలు! దగ్గిర ఉన్న మాణిక్యాన్ని గుర్తుపట్టలేక, దూరానున్న గాజుపెంకుకోసం పరిగెత్తాడుట వెనకటి కెవరో! ఇక నేను నడవలేనంటావా?"

"నడుస్తారు! తప్పక నడుస్తారు! మీ జబ్బు ఇట్టే నయమైపోతుంది! కాని........"

"ఏమిటి, భారతీ?"

"మళ్లీ అధోమార్గంలో నడవకుండా ఉండగలిగితే?"

"పిచ్చిదానా! మళ్లీనా?"

ఆ ఒక్కమాట భారతికి కర్ణపేయంగా తోచింది.

*　　*　　*

"వదినా!"

"ఏం, విమలా?"

"నిన్ను చూస్తుంటే నాకు జాలి, కోపము కూడా వస్తున్నాయి."

భారతి మెల్లిగా నవ్వింది.

"కోపం రావడానికి కారణమేమిటో బోధపడడం లేదు."

"ఆనంద్ అన్నయ్య ఇంకా బాగుపడతాడనే నమ్మకం ఉందా నీకు? సంవత్సరం దాటిపోయింది మంచంలో పడి. రాత్రింబగళ్ళు నిద్రాహారాలు మాని సపర్యలు చేస్తున్నావ్. నీ శరీరంలో ఎంత మార్పో నీకు తెలుసా?" విమల కళ్ళు మరింత పెద్దవిగా చేస్తూ అడిగింది.

"ఎంతమార్పు?" భారతి అలాగే ఏమీ తెలియనట్లే అడిగింది.

"ఒక్కసారి అద్దంలో చూచుకో. నీకే తెలుస్తుంది. కళ్ళు పీక్కుపోయి, ముఖం పాలిపోయి, సన్నగా, పీలగా, పేలవంగా......ఒక్కమాటలో చెప్పాలంటే అస్థిపంజరంలా........"

భారతి కిలకిల నవ్వింది. ". . . . . బీనప్పుపంలా, జెండాకర్రలా, పీకులా. . . ."

విమల ముఖం ముడుచుకుంది. "వేళాకోళం చేస్తున్నావు! నిజంగానే అలా ఉన్నావు. ఈ నీ సేవకు, ఇలా నువ్వు శిథిలమైపోవడానికి అర్థం లేదు, వదినా. ఒక వస్తువు మంచిదనీ, మనకి ఉపయోగిస్తుందనీ నమ్మకమున్నపుడు, ఆ వస్తువుకోసం అహర్నిశమూ శ్రమపడడంలో వివేకముందికాని, ఎందుకూ కొరగాని పదార్థంకోసం జీవితాన్ని బలిపెట్టుకోవడంలో అర్థం లేదు." గంభీరోపన్యాసం ఇచ్చింది విమల.

"మరి ఉండేలా ప్రవర్తించమంటే నీ ఉద్దేశంలో ఏమిటో కాస్త చెబుతావా, విమలా?" భారతి స్మితంగా సోఫాలో కూర్చుంది.

"అలా అడిగావ్, బాగుంది! అయితే ముందు తిరిగే చెప్పుకుంటూ పోయేకంటే, వివరంగా చెబుతాను. వింటావు కదూ?"

"వింటాను."

"ఆనంద్ అన్నయ్య ఏనాడు నిన్ను సుఖపెట్టలేదు. అదలా ఉంచు. వచ్చిన జబ్బు తిరుగులేనిదయింది. పోనీ, ఆస్తి అయినా ఉంచాడా అంటె, అప్పులకి పోను మిగిలింది బంగళా, కొద్దిపాటి డబ్బు మాత్రమే. నీకు కాస్త అండగానేనా ఉంటాడనుకుంటే, మీ మామయ్య చనిపోయాడు. ఇక నీకు ఆనంద్ మిగిల్చిందేమిటి? ఇచ్చిందేమిటి?" విమల తీవ్రంగా అడిగింది.

"అయితే భర్త భార్యకు విధిగా ఆస్తి, సుఖము, సంతోషము ఇవ్వాలంటావు?" భారతి మెల్లిగా అడిగింది.

"లేకపోతే? శారీరికంగా స్త్రీకిగాని పురుషుడికి గాని కోర్కెలుండవా? ఏది చూచుకుని నువ్వు సంతృప్తి పడతావు? శారీరక సుఖాల ఆశ లేదు! ఇంత శ్రీమంతురాలు లేదనుకో. ఆస్తి అంతంత మాత్రమే అయింది. పోనీ, నువ్వు కాస్త కోరవగలదానివా? అంటే అదీలేదు. ఏదో ధర్మాలు, విధులు అంటూ [illegible]

### పవని నిర్మల ప్రభావతి

కుని కూర్చుంటావు. ఇలా నీ జీవితం ఎంతకాలం సాగాలి? పాతికేళ్ళు మాత్రం గల నువ్వు, జీవితాంతం ఎడారిలాంటి జీవనమార్గంలో సాగగలవా? చెప్పు, వదినా? ఏం చూచుకుని నువ్వు ఇలా ప్రవర్తిస్తున్నావో కాస్త చెప్పు."

విమల తన పని అయిపోయినట్లు చేతులు దులుపుకుంది.

"నీ అభిప్రాయమేమిటో మరింత స్పష్టంగా చెప్పాను మరోసారి. కృతజ్ఞురాలిని. కేవలం శారీరకమయిన సుఖాన్ని నేనెప్పుడు వాంఛించలేదు వారినుండి. వారి హృదయాన్నే కోరాను. అది నాకు లభ్యమయింది. వారు నన్ను గుర్తించారు. మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నారు. నిశ్చింతగా నామీద విశ్వాసం ఉంచి, సన్మానిస్తున్నారు. ఇక నాకు కావలసిందేమిటి? వారి బుద్ధి సయం కావాలని వాంఛిస్తున్నాను. కాకపోతే, కాలేదే అని బాధపడను. వారికి చెయ్యి, కాలు లేకపోతే, నావి ఉన్నాయి. ఇక ఆస్తి, డబ్బు అంటావా? అవి ఉండగా నేను పొందలేని మానసికానందం అవేవి లేకున్నా నేనిప్పుడు అనుభవిస్తున్నాను. ఆ తృప్తి చాలు నాకు. మామయ్య చనిపోయారు. అమ్మ, నాన్న నన్ను తమ దగ్గరికి వచ్చి ఉండమని మరీమరీ కోరారు. కాని, నాకెవ్వరు అక్కర్లేదు. ఏవరి జాలి, సానుభూతి అవసరం లేదు. నాకొక్కరే భర్త, బావ. అన్నీ వారే!"

భారతి కొంచెంసేపు ఆగింది.

"అన్నీ బాగున్నాయి, భారతీ! కానీ ఇవి మాట్లాడుకొనే నీతులు మాత్రమే. . . ."

"విమలా! మాట్లాడకు. ఏం సుఖము, తృప్తి చూచుకుని నేను తృప్తిపడుతున్నానని హేళనగా అడుగుతున్నావు నువ్వు! రమేష్ అన్నయ్య నీకేం తక్కువ చేశాడు? ఏ విషయంలో నీకు లోపం ఉంది? కాని, ఆ పదానికైనా గుర్తు కూడా లేకుండా నువ్వు సురేష్‌తో జరిపిన ప్రణయ కలాపం కళ్ళారా చూచాను. ఒక్క

# వక్రరేఖలు

సురేషే కాదు, మరెందరు పురుషులతోనో నువ్వు అలాగే ప్రవర్తిస్తున్నావు. కాని, ఏనాడయినా, రమేష్‌కు ద్రోహం చేస్తున్నానని తెలుసుకున్నావా? అన్నీ ఉన్నా నీతి నియమాలు విసర్జించిన నువ్వు, నా భర్త ఈ స్థితిలో ఉంటే, వారికి ద్రోహం చెయ్యమనీ, అది తప్పుకాదనీ ప్రోత్సహిస్తున్నావా? విమలా! నేను భారతిని! విమలను కాను! ఇంతకంటే హీన పరిస్థితిలోకి నన్ను భగవంతుడు నెట్టినా, నా శరీరం ఇల్లాగే శిథిలమై పోవడమే నేను కోరుకుంటాను! అంతేకాని నీలాగ అసహ్యమైన మార్గంలో అడుగు కూడా పెట్టను! బాగా గుర్తుంచుకో!"

విమల నిశ్చేష్టురాలై కూర్చుండిపోయింది.

"నీ అనుమానాలకు, అంతస్తుకు, అభిప్రాయాలకు ఇక్కడ విలువ, ఆదరణ కూడా లభించవు! మంచిది. ఇక వెళ్ళు."

భారతి గబగబ వక్కగదిలోకి వెళ్ళిపోయింది.

* * *

కలకత్తా
10—8—64

"డియర్ భారతీ!

ఇక్కడినుంచి నేను ఉత్తరం వ్రాయడం నీకు వింతగా తోస్తోంది కదూ? అవును మరి! స్త్రీ జీవితమే తమాషా అయింది. ఆడదాన్ని ఎందుకు సృష్టించాడో భగవంతుడు! స్త్రీ జీవితం ఎప్పుడు సమస్యలతో పుట్టి, సమస్యలతో సతమతమై, సమస్యలతోనే అంతమొందుతూంటుందేమో! జీవితయాత్ర సంతోషంగా సాఫీగా సాగిస్తున్న స్త్రీలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చుననిపిస్తోంది నా కిప్పుడు. ఈ అర్థంకాని వేదాంత మేమిటని విసుక్కుంటున్నావా? జీవితంలో

పెనుగాలి ప్రభావం

చిత్రం—ఎస్. సత్యనారాయణ (విజయనగరం-2)



హృదయాన్ని స్పందింపజేసే నాదం లోపిస్తే మిగిలేది అంతమే.

నా దాంపత్య జీవితాన్ని గురించి, నా ఆనందానిలయాన్ని గురించి, ఏదీ దాచకుండా నీకు వ్రాశాను, గుర్తుందా? కానీ ఇంతగా వంచింపబడతాననీ, జీవితంలో ఇంతగా పరాజితురాలినౌతాననీ, కలలోకూడా గ్రహించలేదు నేను. ముఖ్యంగా చంద్రశేఖర్ ఇంత దగా చేస్తారని నా జన్మలో అనుకోలేదు.

రెండు నెలల్రకితం, మా బాబుకు సంవత్సరం నిండి, రెండవ ఏడు వచ్చింది. ఆ రోజు వారు ఆఫీసుకు వెళ్ళారు. బాబును నిద్రపుచ్చి, టేబిల్ క్లాత్‌మీద డిజైన్స్ కుడుతున్నాను. మధ్యాహ్నం రెండున్నర కావొస్తోంది గంట.

'చంద్రశేఖర్‌గారి ల్లిదేనాండీ?'

ఎవరిదో స్త్రీ కంఠస్వరం విని తలెత్తి చూచాను. గేటులో యాభై సంవత్సరాలు పైబడ్డ ముసలాయన ఒకడు, ఆయన పక్కనే, పాతిక సంవత్సరాలలోపు యువతి, అయిదేళ్ళ బాబు నిల్చుని ఉన్నారు!

తెలుగువారని స్పష్టంగానే తెలుస్తోంది కట్టూ బొట్టూ పరకాయిస్తుంటే.

'ఇదే! లోపలికి రండి!' అన్నానే గాని మనసు జ్ఞాపకాల తెరలను తొలగిస్తోంది. ఊహూఁ ఎప్పుడు చూశ్ళేదు. ఎవరో గుర్తు రావడంలేదు. వారెప్పుడు తనకు బంధువు లున్నట్లు కూడా చెప్పలేదు.

'మీరు....?' ఆ ముసలాయన ప్రశ్నించాడు.

'వారి భార్యను. భవాని నా పేరు.....మీరు....?'

వాళ్ళిద్దరు ముఖ ముఖాలు చూచుకున్నా రెండుకో.

'నా పేరు గోపాలయ్య. మా అమ్మాయి దుర్గ. వాడు దాని బిడ్డ రవి. చంద్రశేఖర్ నిన్నెప్పుడు పెళ్ళి చేసుకున్నాడమ్మా?' ముసలాయన ప్రశ్న ఎందుకో కటువుగా వినిపించింది.

'మూడేళ్ళు దాటాయి మా వివాహమై. కూర్చోండి....'

'మర్యాదల కేం లేఅమ్మా భవానీ? అతగా డెక్కడికెళ్ళాడు?'

గోపాలయ్యగారి ధోరణి వింతగా ఉంది. నన్ను ఆపాదమస్తకము భస్మం అయ్యేలా చూస్తున్నారు. మాటలూ వ్యంగ్యంగా వినిపిస్తున్నాయి. దుర్గ నావేపు అప్పుడప్పుడు పరిశీలనగా చూస్తోంది. రవి ఆమాంతంగా మా ఇల్లంతా చూస్తున్నాడు.

'ఆఫీసుకి వెళ్ళారు. సాయంత్రం అయిదున్నరకి వస్తారు... ఇంతకీ మీరెవరో చెప్పారు కారు?'

దుర్గ హేళనగా నవ్వి, 'హుఁ! ఎవరని చెప్పుకోమంటారు? అన్నివిధాలా అన్యాయమయినవాళ్ళం!' అంది నిస్పృహగా. అప్పటికి ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి.

'క్షమించండి! మీ మాటలు నా కర్థం కావడం లేదు...'

వుర్రుమన్నారు గోపాలయ్యగారు.

'ఎలా అర్థం అవుతాయి నీకు? కండకావరంతో నేటి ఆడదాని కాపురాన్ని కూల్చడ మయితే అర్థమవుతుంది! చూడు, ఒక్కసారి నా కూతురు ముఖం చూడు! ఇది నీకేం అన్యాయం చేసింది? ఆ బిడ్డ రవిని చూడు! వాడు నీకేం ద్రోహం చేశాడు?'

అయోమయంగా చూశాను.

'అలా చూస్తావేమమ్మా? చంద్రశేఖరం నా మేనల్లుడు. మేనల్లుడు కూడా! తల్లి, తండ్రి పోయినా దగ్గిర ఉంచుకుని పెంచి పెద్దవాణ్ణి చేశాను. నా దుర్గనిచ్చి పెళ్ళి చేశాను. శాస్త్ర సమ్మతంగా అగ్ని సాక్షిగా జరిగిందా పెళ్ళి! ఇదుగో శుభలేఖ! చూడు కావాలంటే!'

నా కళ్ళముందున్న శుభలేఖలో పెద్ద పెద్ద అక్షరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 'వరుడు చిరంజీవి చంద్రశేఖర్. వధువు సౌభాగ్యవతి దుర్గాదేవి!'

కాళ్ళకింది భూమే కదుల్తూందో, నేనే కదిలి పోతున్నానో అర్థంకావటంలేదు! ఇది నిజమా? భ్రమా?

'రెండు సంవత్సరాలకే వీడు పుట్టాడు. అంతే. కొద్దికొద్దిగా చెడు సహవాసాలు అలవరుచుకున్నాడు. ఉద్యోగం మందలిస్తే "నీ లెక్కేమిటి?" అనేవాడుట! అందుకే నేను కలగజేసుకున్నాను. దానితో అక్కడ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, నెల్లూరులో ఉద్యోగం చెయ్యటానికి వచ్చేశాడుట.

'ఎన్నోసార్లు జాబులు వ్రాశాను. జవాబు లేదు! తిరా గుంటూరు వచ్చి వాకబుచేస్తే అలహాబాదులో ఉన్నాడని తెలిసింది.....కాని, నిన్ను వివాహం చేసుకున్నాడని నాకు తెలియదు....'

'దుర్గగారా? ఇదంతా నిజంగానే జరిగిందా?' దాదాపు పిచ్చిదానిలా కేకపెట్టాను.

'ఇంకా మీరు నమ్మకపోతే, నేనేం చెయ్యను చెప్పండి? వారెలాటివారేనా కానివ్వండి—నా భర్త కదా? నా కాపురం నేనే చక్కబెట్టుకోవాలని వెతుక్కుంటూ వచ్చాను! కాని, ఇక్కడ కూడా.....'

దుర్గ ఇక మాట్లాడలేక భోరున ఏడ్చింది.

తల్లి ఏడుస్తూంటే రవి అర్థంకాకుండా భయంగా చూస్తూ ఉండిపోయాడు. ఆ పిల్లవాడివేపు పరిశీలనగా చూశాను. అవును! వారి పోలికలే! ముమ్మూర్తులా వారే! నా బాబులో కూడా ఆ పోలికలే ఉన్నాయి!

'అలా జాలి అవుతా వెందుకమ్మా? నీకు నేనున్నాను! మొదటి భార్య జీవించి ఉండగా, వివాహం చేసుకోవడం చట్టసమ్మతం కాదు! కేసు పెడతాను.....ఎలా దారికి రాడో.....' గోపాలయ్యగారు తోక తొక్కిన తాచులా మండిపడుతున్నారు.

వెయ్యి పిడుగులు నెత్తిన పడుతున్నట్లుంది. నిలుచున్నచోటే కూలబడిపోయాను.

కళ్ళు తెరిచేసరికి వారు నా ముఖంలోకి ఆత్రంగా చూస్తూ కూర్చుని ఉన్నారు పక్కనే.

నేను కలగన్నాను కాబోలు! పీడకలే అయివుంటుంది!

'ఎలా ఉంది, భవానీ?' ఆత్రంగా అడిగారు వారు.

'చూశారా! ఎలాటి కల వచ్చిందో?' నవ్వుతూ లేవబోయి పక్కకు చూశాను. గోపాలయ్యగారు, దుర్గ, రవి నిల్చునిఉన్నారు.

కలగాదు! వాస్తవమే! కళ్ళు తిరిగిపోయాయి!

'ఇది నిజమేనా?' నా శక్తినంతా కూడగట్టుకుని అడిగాను. హృదయం ఘోషిస్తూంది. అది నిజం కాకూడదు. లేదా, దుర్గ, వారి నాన్నగారు మరెవరో చంద్రశేఖరం అనుకుని [illegible]! లేదా వాళ్ళదో పొరపాటే నేమో [illegible]



వెన్నెలలో వీణాగాన నృత్యాలు

చిత్రం — ఎస్. రెహనాబేగం (బెజవాడ)

పెదవులు కదిల్చి "కాదు. నిజం కాదు!" అంటారు. శరీరమంతా చెవులు చేసుకున్నాను.

'ముందు నువ్వు విశ్రాంతిగా పడుకో!' అన్నారు.

'నే నడిగేది చెప్పండి ముందు! ఈ దుర్గ మీ భార్యా? ఈ రవి మీ బిడ్డా? ఈయన మీ మామగారా? నిజం చెప్పండి!' ఏ అజ్ఞాత శక్తో అరిచింది నాలోనించి.

'అవును!'

ఒక్కొక్క అక్షరము నా తలమీద కొండలా పడి, నన్ను తుత్తునియలు చేసివేసింది.

వారం రోజు లెలాగ గడిచాయో నాకు తెలియదు. బాబును వారు నా పక్కలో పడుకోబెట్టడం, పాలు పట్టడం వగైరాలు ఒకొక్కసారి మెదడు గ్రహించేది. అంతలోనే ఏదో మత్తు, ఏదో మగత నన్ను ఆవరించాయి.

ఆ రోజంతా గోపాలయ్యగారు గట్టిగా అరుస్తున్నారు.

'పాపం! అనవసరంగా ఆ అమ్మాయిని తిట్టుకున్నాం! నువ్వు ఇలాటివాడివని తెలియక, నిన్ను నమ్ముకుని, తనవాళ్ళనందరిని దూరం చేసుకుని వచ్చింది, పాపం! ఇప్పుడయినా చెప్పు! ఇంకా ఎందరి గొంతులు కోశావు?'

'నోరు మూసుకో! అస లింతమారం వెతుక్కుంటూ ఎవరు రమ్మన్నారు మిమ్మల్ని? ఆ చదువుకోని గబ్బిలాయి నా కక్కర్లేదని అప్పుడే చెప్పివచ్చానుగా?' చంద్రశేఖర్ మరింత గట్టిగా అరుస్తున్నాడు.

'అప్రాచ్యుడా! ఆ మాట ముందుగానే ఎందుకు చెప్పలేదు? నా చిట్టితల్లిని అసలు నీ కిచ్చి చేసేవాణ్ణి కాదుగదా? ఒక బిడ్డకూడా పుట్టాక భార్యకు చదువు కావలసివచ్చిందా?' గోపాలయ్య మరింతగా రెచ్చిపోయాడు.

'ఎంతయినా అరుసుకోండి! భవాని ఆరోగ్యం నాశనం చేశారు! వెళ్ళండి ఇక్కడినించి!' చంద్రశేఖర్ అరిచాడు.

'వెళతాంరా! వెళతాం! కోర్టుల చుట్టూరా తిప్పి, నిన్ను ముప్పతిప్పలుపెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించకుంటే నా పేరు గోపాలయ్య కాదు!'

ఆయన మాట పూర్తి కాకముందే దుర్గ కంఠస్వరం వినిపించింది. 'నాన్నా! ఊరుకో! నువ్వు వెళ్ళాలనుకుంటే వెళ్ళు! నేమాత్రం రాను. కోర్టులు వద్దు! కేసులు వద్దు! వారికి నేనంటే ఇష్టం లేదు కాబోలు! మరో అమ్మాయిని చేసుకున్నారు! పోనీండి! భవానిని బ్రతిమాలుకుని నే నిక్కడే ఎలాగో కాలం గడుపుతాను...'

దుర్గ ఇక చెప్పలేక ఎక్కిళ్ళు పెడుతూంది.

'దాన్ని బ్రతిమాలుకుని, పని చేసేదానిలా పడి ఉంటావా? నీ కేం ఖర్మమ్మా? నిజానికి అదే వెళ్ళాలి....'

'నాన్నా! నీకు దణ్ణం పెడతాను. నన్నిలా బ్రతకనీ!'

వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. వారం రోజులుగా నాలో చెలరేగుతున్న సంఘర్షణ ఒక నిర్ణయానికి వచ్చింది. ఒక్కసారిగా వాళ్ళ మధ్యకు వెళ్ళాను.

'బాబాయిగారూ! మీరన్నదే సరిఅయింది! నాకంటె ముందుగా భార్య అయిన దుర్గక్కయ్యే వారిదగ్గిర *ఉండాలి. ఈ విషయానికి కేసులు, కోర్టులు,* తీర్పులు అనవసరం. నేను కలలోకూడా వారు వివాహితులని అనుకోలేదు. వారూ నాకు తెలియజెయ్యలేదు! ఒక అమాయకురాలి జీవితం ధ్వంసం చెయ్యడంలో నాకూ వాటా ఉందని, మీవల్లే తెలిసింది! జరిగిందేదో జరిగింది. ఇక కోర్టుల్లో తిరగడం ఎందుకు? అక్కయ్యా! నువ్వు నిశ్చింతగా ఉండమ్మా!' అన్నాను ఆవేశంగా.


గోపాలయ్యగారు, దుర్గ, చంద్రశేఖర్ ముగ్గురు

రిజిష్టరు. నెం.2174 ♦ స్థాపితము.1936.
అసలు బంగారు రేకు కవరింగు చేయబడిన
శ్రీ స్వదేశి ఆభరణములు
అందమునకు ♦ గ్యారంటీకి మా ప్రత్యేకత



కేటలాకు ఉచితం.
శ్రీ స్వదేశి గోల్డు కవరింగు వర్క్సు
H.O. చిలకలపూడి. P.O. ♦ కృష్ణాజిల్లా.

సగము కంటె తక్కువ ధర
ఈ అవకాశము 15 రోజుల వరకు
మాత్రమే
వాటర్-ప్రూఫ్, షాక్-ప్రూఫ్, స్విస్ మేడ్
10 సంవత్సరముల గ్యారంటీ సైజు 10½





| | | |
|---|---|---|
| జ్యూయల్ క్రోమ్ | రు. | ~~99~~ 48 |
| జ్యూయల్ రోల్డ్‌గోల్డ్ | రు. | ~~110~~ 53 |
| 15 జ్యూయల్స్ క్రోమ్ | రు. | ~~120~~ 58 |
| 15 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్ | రు. | ~~130~~ 63 |
| 17 జ్యూయల్స్ క్రోమ్ | రు. | ~~140~~ 68 |
| 17 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్ | రు. | ~~150~~ 73 |
| 21 జ్యూయల్స్ క్రోమ్ | రు. | ~~160~~ 78 |
| 21 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్ | రు. | ~~170~~ 83 |
| ఆటోమేటిక్ డేట్ చేంజింగ్ కేలెండర్ | | |
| 31 జ్యూయల్స్ క్రోమ్ | రు. | ~~170~~ 83 |
| 31 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్ | రు. | ~~180~~ 88 |
| ప్యాకింగు, పోస్టేజీ | రు. | 2/- |

దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి
SWISS WATCH AGENCY.
741-C, Pedder Road,
BOMBAY-26.(W.B)

# వక్రరేఖలు

నిశ్చేష్టులయ్యారు క్షణకాలం.

'భవానీ! ఎందుకలా నన్ను అసహ్యించుకుంటావు? నీ దగ్గిర నిజం దాచినమాట నిజమే! నాది తప్పే! కానీ దుర్గను నేనేనాడు మనస్ఫూర్తిగా ప్రేమించలేదు! కేవలం మామయ్య బలవంతంవల్లనే పెళ్ళాడాను....' ఇంకా ఏదో చెప్పబోయారు.

'... ఎలా అయినా కానీండి! మీమీద ఆధారపడిన దుర్గ జీవితం నేను ధ్వంసం చెయ్యలేను! శాస్త్ర సమ్మతమయిన వివాహ మది! నే నంటారా? త్వర పడ్డాను! తల్లిదండ్రుల్ని దూరం చేసుకున్నాను! అంతే!'

''ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నావన్నమాట! పిచ్చి పిల్లా! మించిపోయిం దేమి లేదు! చదువు, సంధ్య లేకున్నా దుర్గకు మొండి పట్టుదల మాత్రం ఉంది. అందుకే వాళ్ళ నాన్నతో దెబ్బలాడి ఇక్కడే ఉంటా నంటోంది. నువ్వూ ఒప్పుకున్నావ్! ఉండనీ! నీకూ కాస్త సాయంగా ఉంటుంది....మనిద్దరం హాయిగా...'

నన్ను దగ్గిరికి లాక్కుంటున్న వారి చేతులు విదిలించి కొట్టాను.

'ఎంత సులభంగా అనేస్తున్నారు! సాటి స్త్రీకి ద్రోహం చెయ్యలేను. సంఘంలోను, మనస్సాక్షి దగ్గిర కూడా కేవలం చంద్రశేఖర్ ఉంపుడుగత్తెగా మాత్రం జీవించలేను!'

'అయితే ఏం చేస్తావ్? కేసు పెడతావా?' ఆ కంఠ స్వరంలో హేళన ప్రతిధ్వనిస్తోంది.

'హుఁ కేసు పెట్టేటట్లయితే, దుర్గ నాన్నగారిని సపోర్టు చేసేదాన్ని గదా? ఎంత చెడ్డా మీరు నా భర్త! నా బిడ్డకి తండ్రి మీరు! మిమ్మల్ని కోర్టుల పాలు చేసేటంత అవివేకురాలిని కాదు.'

'మరి?'

'అది మీ కనవసరం!'

కోపంతో, అవమానంతో వారు వెళ్ళి పడు కున్నారు. నిద్ర పట్టలేదు. ఎనలేని ఆనందం అనుభ వించిన ఘట్టాలన్నీ మళ్ళీ మళ్ళీ దృశ్యాలుగా కనిపించి, కలవరం కలిగిస్తున్నాయి. లోపలి గదిలో దుర్గ, గోపాలయ్యగారు ఏదో మెల్లిగా మాట్లాడుకుంటు న్నారు. ఏమిటిక నా మార్గం? బుర్ర వేడెక్కి పోతూంది. అమ్మ నాన్న, అన్నయ్యల దగ్గిరి కే ముఖం పెట్టుకుని వెళ్ళేది? తొలిసారి కాన్పుకి కూడా నన్ను పిలుచుకువెళ్ళనివాళ్ళు, ఈ మూడు సంవత్సరాలలోను ఒక్క కార్డుముక్క కూడా వ్రాయనివాళ్ళు, నన్నాద రిస్తారా ఈ స్థితిలో? అసలే వర్ణసంకరమయిందని బాధ పడుతున్నవాళ్ళు, నా బాబును దగ్గిరికి తీస్తారా? ఇక్కడ ఉంటే? ఎలాగు, వారు దుర్గను ప్రేమించరు! కానీ నామీద ఉన్న వ్యామోహంవల్ల అనుమానం నా చుట్టూరానే వారు తిరుగుతూంటే దుర్గ భరించ గలదా? ఒక ఒరలో రెండు కత్తులు ఇమడటం అసం భవం!

ఏం చెయ్యాలి? చచ్చిపోతేనో? అవును! అదే పరిష్కార మార్గం! తీవ్ర నిశ్చయం చేసుకున్నాను. ఎలుకలు విపరీతంగా ఉంటే, వాటిని చంపడానికి వారం రోజులక్రితం ఎలుకలమందు తెచ్చిఉంచారు వారు. ఎదురుగా కనిపిస్తోం దా విషం. గబగబా లేచివెళ్ళాను. సీసా తీసుకున్నాను.

బాబు కెవ్వుమన్నాడు. నిద్రలో ఉలిక్కిపడ్డాడు.

బాబువేపు చూశాను. భయపడి చుట్టూ చూస్తు న్నాడు. 'అమ్మా!' అని ఏడుస్తున్నాడు! నే చనిపోతే వీడి గతి?

బాబును ప్రసవించడానికి హాస్పిటల్‌లో జాయినయి నప్పుడు చూశాను! ఓ పసిపాపను తల్లిదండ్రులు హాస్పిటల్‌లో పారవేసి వెళ్ళారు! తండ్రికి పనికిరాని బిడ్డ! తల్లికి బరువయిన బిడ్డ!

ప్రతి నర్సు, ప్రతి ఆయా కొట్టేది. తిట్టేది. ప్రతి డాక్టరు చీదరించుకునేవారు. చీడపురుగులా చూసేవారు.

అందరి ఈసడింపులతో, దెబ్బలతో, ఆ పాప హృదయవిదారకంగా ఏడుస్తూంటే హృదయం తరుక్కుపోయేది.

నా బాబు మాత్రం? వాడికీ అదే గతి పట్టదు? నేను లేకపోతే, తనకు, తన బిడ్డకు, అడ్డుగా నిలిచి, తన భర్తను నావేపు ఆకర్షించుకొన్నాననే కోపం దుర్గ అంతరాంతరాల్లో ఉండక మానదు. ఎంతయినా స్త్రీ! అసూయాద్వేషాలు సహజంగానే ఉంటాయి! ఇక నా బాబును ఆవిడ దగ్గిరికి తీస్తుందా? పరిస్థితుల ప్రాబల్యంతో నేను చనిపోవడంతో, తప్పనిసరిగా వారు దుర్గను, రవిని దగ్గిరికి తీసుకుంటారు. బాబు గతి అధోగతే! అమ్మయ్యో! వద్దు! నా బాబు దిక్కులేని వాడు కాగూడదు!

బాబును హృదయానికి హత్తుకున్నాను.

'బాబూ! నేనేమీ తప్పు చెయ్యలేదు! ప్రేమించాను. పెళ్ళాడాను. నిన్ను కన్నాను. వంచింపబడ్డాను. కాని, నువ్వు ధర్మబద్ధంగా జన్మించావు. నాలో ఏలాటి కల్మ షము లేదు. ఇక ఎందుకు చావాలి? నిన్ను పెంచు తాను. నీకోసం బతుకుతాను. నిన్ను అనాథను చెయ్యను!' కళ్ళు వర్షించాయి.

అంతే. ఒక నిర్ణయానికి వచ్చాను.

దుర్గతో చెప్పాను మర్నాడు: 'అక్కయ్యా! ఇక నేను, బాబు మీకు కన్పించం! నిశ్చింతగా ఉండండి!'

దుర్గ కళ్ళలో అన్ని భావాలనుమించి కృతజ్ఞతే ఎక్కువగా కనిపించింది నాకు.

'సఖ్యం సాప్తపదీనం అంటారు. ఎంత కాదన్నా మనిద్దరం భార్యా భర్తలమే. బాబుకు మీరు తండ్రే. నన్నెంతగానో ప్రేమించారు, లాలించారు. మురి పించారు. ఒక్కటి కోరుకుంటాను. కాదనకండి!' ఇక మాటలు పెగల్లేదు.

'ఏమిటి?' నిర్లిప్తంగా అడిగారు వారు.

'దుర్గని, రవిని బాగా చూసుకోండి! ఆవిడ చదువురానిదని మీరే చెప్పారు. అమాయికురాలు. ఈ పరిస్థితిలో మీరు త్యజిస్తే, తన కే మార్గము లేదు!'

వారు మెల్లిగా నవ్వారు.

'పిచ్చిదానా! మరి నీకో?' ఆ ప్రశ్నలో పవాలు ధ్వనిస్తోంది.

'పిచ్చిదాన్నే! కాదనను. నాన్న, అన్నయ్య, అమ్మ ఇంతమంది బాధ్యతాయుతులైన పెద్దలుండగా, నా పెళ్ళి నేనే నిర్ణయించుకోవడంలో చాలా పొరపాటు

చేశాను. అందరు ప్రేమించి పెళ్ళి చేసుకున్నవారి జీవితాలు ఇలా అవుతాయని కాదు. ఇది నా ఖర్మ."

'ఛీ! వేదాంతంలో పెద్దపెద్ద మాటలు! భవానీ, నా మాట విను! ఎప్పటికి మారతావ్?' వారు మళ్ళీ మళ్ళీ సమాధానపరచాలని ప్రయత్నించారు.

"మన అమ్మ, అమ్మమ్మల కాలంలోనయితే మీరు చెప్పినట్లు ఎప్పటికి వెళ్ళే మార్గమే ఉండేది కాదు గాని, ఈ రోజుల్లో నాలాటి అభాగినులకు మార్గాలెన్నో ఉన్నాయి బ్రతకడానికి...సరే, నేను వెళుతున్నా. ఓడిపోయి మళ్ళీ నా దగ్గరికి రావడానికి, నన్ను మీ దగ్గరికి రప్పించడానికి ప్రయత్నించకండి! దుర్బుద్ధి, దీనికి మాత్రం అన్యాయం చెయ్యకండి...'

ఆవేశంతో నే వ్రాయలేను. ఆవేదన, బాధ, విరక్తి, నిస్పృహ అన్నీ కలిసి నాలో గాఢ నిర్లిప్తత ఆవరించింది.

అప్పుడే వెళ్ళాను. కలకత్తాలో ఫారిన్ ఫర్మ్‌లో సెక్రటరీగా ఉద్యోగం సంపాదించాను. నాకు, బాబు పోషణకు, బతకడానికి డబ్బు సరిపోతోంది. ప్రైవేటుగా కొన్ని పరీక్షలకు రాత్రుళ్ళు చదువుతున్నాను.

భారతీ, ఇప్పుడు చెప్పు! ఆత్మవిశ్వాసంతో, గుండె నిబ్బరంతో బయలుదేరాను. కాని, నే నేను అనుకున్నట్లు, నన్ను వ్యక్తి ప్రపంచానికి లాగాయి, ఎందుకని? ఏమో!

ఏమయితేనేం? నా బాబును నేను పెంచుకుంటాను. వాడికోసమే బతుకుతాను. అర్థం లేకుండా జీవితాన్ని అంతం చేసుకోవడం అవివేకం.

భారతీ, మీరు బాగానే ఉన్నారని వ్రాశావు. మీరు బోధించిన, నీ సమాధానాలు చదివాను. చాలా బాగా చెప్పావు. మీలాంటి స్త్రీ లెందరో ఉన్నారు.

ముఖస్తుతి అనుకోకు. నీలాటి ఉత్తమ గృహిణులు ఇంకా కొందరు ఉండబట్టే ప్రపంచంలో కొంతయినా ధర్మమనేది మిగిలి ఉంది. కళ్యాణిని గురించిన వివరాలేం నాకు తెలియవు. కాని, ఒకే మనసుగా, మాటగా మెలగిన మన ముగ్గురి జీవిత మార్గాలు మూడు లోకాలలో సాగాయి. ఎందుచేతనోగాని, మన ముగ్గురి జీవితాలు ప్రత్యేకంగానే సాగిపోతున్నాయి. ఇకనయినా ఈ కొత్త అడ్రస్‌కే జాబులు వ్రాస్తుంటావు కదూ?

నీ

'భవాని'

• • •

"ఎవరి దగ్గరనుండి, భారతీ, ఈ ఉత్తరం?" ఆనంద్ ఆప్యాయంగా అడిగాడు.

"భవాని దగ్గరనుండి...చదువుకోండి."

చదివిన తరవాత ఆనంద్ మెడ పక్కకు తిప్పి చూశాడు. సోఫాలో దిగాలుగా కూర్చుని ఉంది భారతి.

"భారతీ! ఇలా రా!"

భారతి మెల్లిగా భర్త దగ్గరికి వచ్చింది.

"పాపం! భవాని బతు కిలా అయిందా? కనీసం నిన్ను ఓదార్చటానికి దగ్గరికి నడిచిరాలేని స్థితిలో ఉన్నాను..." ఆనంద్ నిస్పృహయంగా అన్నాడు.

"మీ హృదయం ఎప్పుడో నా దగ్గిరికి వచ్చేసింది!" భారతి ఆనంద్ తల నిమురుతూ కూర్చుంది.

"భారతీ!"

ఆనంద్ కంఠస్వరం అనురాగపూరితమయింది. అతడి బాహువుల్లో, ఆ మధుర స్పర్శలో విశ్వమే మరిచిపోయింది భారతి. కళ్యాణిని గురించిన ఆలోచన లీలామాత్రంగా మదిలో మెదిలిం దామెకు.

"డియర్ కళ్యాణీ!

చాలరోజులకు నీకీ ఉత్తరం వ్రాస్తున్నాను. ఓపికగా చదువుకో. భార్యాభర్తల అనుబంధాన్ని గురించి నే నెనేకసార్లు నీకు చెప్పాను. విద్యావంతురాలివి, వివేకంకలదానివి అయిన నీకు ఆ సంబంధాన్ని గురించి మరీ మరీ చెప్పఖ్ఖర్లేదు. కాని, ఏ బంధమయినా తెగిన వరకు లాగితే మళ్ళీ అతకదు.

మా మీనాక్షి భర్త శ్యాం చనిపోయాడని వ్రాశాను. ఈ ఇంటికి పెద్ద కోడలుగా, నా భార్యగా నీవు, మన కుటుంబానికి వచ్చిన ఈ కష్టంలో పాలుపంచుకుంటావని, దుఃఖభారంతో దిక్కు తెలియని మీనాక్షిని, మనోవేదనతో మంచం పట్టిన మా అమ్మను, ఇవన్నీ భరించవలసిన గృహస్థును నన్ను నీ చల్లటి వాక్కులతో ఊరడిస్తావని తలిచాను. కాని, నువ్వు రాలేదు. నీకేమి సంబంధం లేనట్లు ఊరుకున్నావు.

ప్రభాకర్ పెళ్ళి నిశ్చయం కాగానే నీకు వ్రాశాను. కనీసం ఈ శుభకార్యంలోనైనా పాల్గొంటావని ఆశించాను. అదీ లేదు. నీ పట్టుదలే నీదిగా అక్కడే ఉండిపోయావు.

అమ్మ చనిపోతుందని వ్రాశాను. దానికి కూడా జవాబు లేదు.

కళ్యాణీ! అమ్మ చనిపోయింది! మీనాక్షి కాపురం అలాగ ధ్వంసమైపోయిందనే దుఃఖమేగాక, నా సంసారం ఇలా తగలడిందన్న ఆవేదన చివరి క్షణంవరకు ఆమెను బాధించింది. కనీసం చివరి క్షణాల్లోనయినా, నిన్ను, నన్ను చూడాలనుకుంది. ఆ కోరిక కూడా ఫలించలే దామెకు.

మీనాక్షి ట్రెయినింగ్ పూర్తి చేసింది. ఇక్కడే ఎలిమెంటరీ స్కూల్లో టీచర్‌గా పని చేస్తోంది. ప్రభాకర్‌కు పెళ్ళి అయింది. వాడు, వాడి భార్య చిలకాగోరింకల్లా హాయిగా ఉన్నారు. ఇక నేను మిగిలి పోయాను, ఏకాకిగా! ఆఫీసుకు వెడితే హేళన!

'అయినా మన శ్రీరామచంద్రుడు!' అనేవాడు కో క్లర్క్ వెంకటేశం.

'శ్రీరామచంద్రుడు సీతమ్మను అడివిలో దిగ విడిచేస్తే, ఇతగాడి భార్యే ఇతణ్ణి సిటీలో ఒంటరిగా వదిలేసి వెళ్ళిపోయింది!' అని నవ్వేవాడు రామం.

'కాకున్నా ఆమాత్రం భార్యని అదుపులో పెట్టుకోలేని చవట, మగవాణ్ణని తిరగడం ఎందుకో? శుభ్రంగా చీర కట్టుకుని ఇంట్లో కూర్చోక!' శ్రీనివాసరావు విసుర్లు.

'హల్లోవోయ్! మనమంతా ఏమాత్రం భార్యల్ని అదుపులో పెడుతున్నాం?' చలపతిరావు సానుభూతి.

'నువ్వు ఎన్ని అయినా చెప్పు! సుధాకర్ కాబట్టి సహించాడు గాని నేనైతే చంపి పాతేద్దును!' కృష్ణారావు ఉవాచ.


ఇలాటి వ్యాఖ్యానాలవల్ల సంఘంలో నా పరువు ప్రతిష్ఠలను గురించిన స్పష్టరూపం తెలిసిపోయింది.

ఇంట్లో ఒంటరితనం.

'చూడు, సుధాకర్! జరిగినదేదో జరిగిపోయింది! ఆవిడ కంత పంతమయితే, నీకేనా లేంది? శుభ్రంగా విడాకులిచ్చి మరో వివాహం చేసుకో!' అన్నాడు పక్కింటి కామేశం.

'నా అభిప్రాయంలో ఒక ఆడదానికి ఒక్కడే భర్త! అల్లాగే ఒక్క పురుషుడికి ఒక్కతే భార్య!'


# ఇంకా పొడుగు ఎదగండి!



మా నూతన వ్యాయామాలు ఆహార నియమాల క్రమం అనుసరించి ఇతోధికమైన ఆరోగ్యం కూడా చేకూర్చుకోండి. స్త్రీ పురుషుల ఉభయులకూ అనుకూలమైనది. వివరములు ఉచితంగా పొందవచ్చును.


TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.



ముఖ్యంగా వ్యవసాయం సంబంధించిన విషయంలో, మొక్కల రక్షణ, నివారణ సాధనాల్లో.

1,00,000

మంది రైతులు పైగా సంతృప్తికరంగా వాడుతున్నారు.




తయారు చేయువారు:

అమెరికన్ స్ప్రింగ్ & ప్రెస్సింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మలాడ్, బొంబే—64.

ఆంధ్రకు ఏజెంట్లు:

**శ్రీ రామా కార్పొరేషన్**

పి.బి.31 రాజమండ్రి (ఫోన్ 4238 9) | పి.బి.303 విజయవాడ-2 (ఫోన్ 5988)

# ధ్వన్యనుకరణ సామ్రాట్ నేరెళ్ళ వేణుమాధవ్

**ధ్వన్యనుకరణం,** ఏకపాత్రాభినయం, బహుపాత్రాభినయం, వెంట్రిలాక్విజం, మిమిక్రి మొదలైన భిన్న కళారూపాలద్వారా అఖిలాంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించి, రంజింపజేసిన యువకళాకారులు వరంగల్లు వాస్తవ్యులు శ్రీ నేరెళ్ల వేణు మాధవ్. తండ్రి శ్రీహరిగారు, తల్లి శ్రీలక్ష్మిగారు. శ్రీ వేణుమాధవ్ బాల్యంలో స్కూలు నాటక ప్రదర్శనాలలో వివిధ పాత్రలు ధరించారు. ఆనాటినుంచి ఆయన జీవితాన్ని నాట్యకళకు అంకితం చేశారు. ఈనాడు ఆయన వయస్సు 32 సంవత్సరాలు. ఉస్మానియా యూనివర్సిటీ పట్టభద్రులు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషల్లో ఆయనకు బాగా పరిచయం ఉంది.

'భక్తపోతన' చలనచిత్రం చూసి నాగయ్యగారిని, 'స్వర్గసీమ' చిత్రంచూసి భానుమతిగారిని తలవని తలంపుగా ఆయన అనుకరించారు. నాగయ్యగారిని గురువుగా భావించి ఏకలవ్య శిష్యుడుగా అనుకరణ విధానం ప్రారంభించి, దానిని అత్యున్నత కళారూపంగా రూపొందించారు శ్రీ వేణుమాధవ్.

## బహుపాత్రాభినయం

బహుపాత్రాభినయంలో సిద్ధహస్తులు శ్రీ వేణు మాధవ్. స్త్రీ పురుష పాత్రలకు పాత్రోచితమైన కంఠాలు, వాటి సహజమైన స్వరాలతో వినిపించడం ఒక గొప్ప సాధన. వేషధారణం, ముఖాలంకారాలు లేకుండా కేవలం కంఠస్వరం మార్పులలో సాత్విక, వాచిక, ఆంగికాభినయాలలో నవరసాలు తొణికిసలాడించడం ఒక అసామాన్యమైన ప్రజ్ఞ. ఈసాధన ఆయన స్వయం కృషి.

బహుపాత్రాభినయంలో 'హామ్లెట్', హామ్లెట్ తల్లి, పోలనిస్‌లు, 'ఆలివర్ ట్విస్ట్'లో బిల్‌సైక్స్, నాన్సీ, 'జూలియస్ సీజర్'లో సీజర్, కల్‌పర్నియా, బ్రూటస్, కాషియస్, 'స్కూల్ ఫర్ స్కాండల్'లో టీజిల్, లేడీ టీజిల్ మొదలైన ఆంగ్ల నాటకాల్లోని పాత్రలను, తెలుగు నాటకాల్లో ప్రహ్లాదుడు, హిరణ్యకశిపుడు, సారంగధరుడు, చిత్రాంగి, గిరీశం, మధురవాణి, శివాజీ, రోషనార మొదలైన వివిధ పాత్రల సంభాషణలు అతి సహజంగా ఆయన ఏకకాలంలో అభినయం చేస్తారు.

## మిమిక్రీ

మిమిక్రీ అంటే అనుకరించి నవ్వించటం అని నిఘంటువు నిర్వచనం. ఆయన ఊహించి ప్రత్యేక రూపకల్పన చేసిన ప్రజల విభిన్న మనస్తత్వాలను ఈ విద్య చూపరుల ఎదుట యథాతథంగా ప్రదర్శిస్తారు. ఉదాహరణకు ఇంగ్లీషు లెక్చరర్ ధోరణి, ఫోటోలో కూర్చున్న వివిధ వ్యక్తుల రూపురేఖా విలాసాలు, వివిధ భంగిమలు, వీథుల్లో వివిధ వ్యక్తుల నడకల సరళి, పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు అనుకరించడంలో ఆయనకు ఆయనే సాటి.

## ధ్వన్యనుకరణ

ఈ ధ్వన్యనుకరణలో శ్రీ వేణుమాధవ్ విశేషమైన కృషి చేశారు. ప్రఖ్యాతిచెందిన నాయకులను, నటులను, రచయితలను అనుకరిస్తారు. మహాత్మా గాంధి, జవాహర్‌లాల్ నెహ్రూ, రాధాకృష్ణన్, సుభాష్ చంద్రబోస్, కెనడీ ప్రభృతుల ఉపన్యాసాలు యథాతథంగా వారి కంఠస్వరాలతో, ఉచ్చారణల శైలి, తీరులతో ఆయన వినిపిస్తారు.

హిందీ నటీనటులు పృథ్వీరాజ్, దిలీప్, రాజకపూర్, బల్‌రాజ్ సహానీ, సొహరాబ్‌మోడీ, రాధాకిషన్, జానీవాకర్, చంద్రమోహన్, అశోక్‌కుమార్, బీనారాయ్, సంధ్యలను; ఆంగ్ల నటులు సర్ లారెన్సు ఆలివియర్, షార్ల్‌టన్ హెస్టన్, డానీకే, వ్యాన్ డికార్లో, పాల్ మ్యుని, పీటర్‌వుటోల్, జెరి లూయీ, యూల్ బ్రెన్నర్, ఛార్లెస్ బోయర్, గ్రెగరీ పెక్, కర్క్ డగ్లస్, జేమ్సు మేసన్, ఇంగ్రిడ్ బెర్గ్‌మన్, గ్రేటా గార్బో, హెడీలామర్‌ల సంభాషణా విధానాలను; తెలుగు నటీనటులు నాగయ్య, ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, బాలకృష్ణ, భానుమతి, ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి, మాధవపెద్ది, బాలమురళీకృష్ణ గార్లను; విశ్వనాథ, జాషువ, దాశరథి, సి. నారాయణరెడ్డి, వేదాంతకవి, కరుణశ్రీ, దేవులపల్లి, అవధాని, దుర్గయ్య, రామరాజు మొదలైన రచయితలను సహజ కంఠస్వరాలతో, ముఖ భంగిమలతో చక్కగా వినిపిస్తారు.

## వెంట్రిలాక్విజం

వెంట్రిలాక్విజం ప్రత్యేకమైన కళ. విదేశాల్లో దీనికి తగిన ప్రాబల్యం ఉంది. మన దేశంలో ఇది అంతగా వ్యాపించలేదు. శ్రీ వేణుమాధవ్ తొలిసారిగా దీనిని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టారు. దూరంనుంచి వినిపిస్తున్న గుర్రపు డెక్కల చప్పుడు, క్లారినెట్, బిగుల్, ట్రంపెట్, ఫిడేలు మొదలైన వాద్యాల ధ్వనులను నేపథ్య సంగీతంగా మిళితంచేస్తూ ఘట్టాలు అభిన

# వక్రరేఖలు

అన్నాను.

'నీ ఇష్టం!' అనేశా డతను.

కల్యాణీ! నాకు తెలుసు నీ పంతం. నీకోసం నేను వెర్రెత్తిపోతానని నీకు తెలుసు. నువ్వే నా సర్వస్వమనీ నీకు తెలుసు. నేను మృదు హృదయుడననీ నీకు తెలుసు. ఇన్ని తెలిసినా నీ పట్టుదల వదలకపోవడానికి కారణం ఒక్కటే. మీనాక్షికి ఉద్యోగం వచ్చింది. అది వెళ్ళిపోయింది. ప్రభాకర్‌కు పెళ్ళి అయిపోయింది. అమ్మ చనిపోయింది. ఇక ఒంటరిగా మిగిలిన నేను, నా అంతగా వచ్చి నిన్ను పిలుచుకువెళ్ళాలి. అదే నీ కోర్కె! అదే నీ ఆశయం! అవునా? నా ప్రతి జాబుకు నువ్వు జవాబు వ్రాయకపోవటానికి కారణ మదే. కాదనకు. ఒక్కొక్క మెట్టు దిగి నీ దగ్గిరికి నేను వచ్చేకొద్దీ నువ్వు ఒకొక్క అంతస్తే పైకి ఎక్కావు. అందుకే మనిద్దరి మధ్య చాలా దూరం ఏర్పడింది.

ఇప్పుడు నువ్వు వచ్చినా, నేను స్వీకరించే స్థితిలో లేను. కారణం నీ ప్రవర్తనతో నా హృదయం వ్రయ్యలయిపోయింది. క్షమా గుణము, సహనము ఇగిరిపోయాయి. నా ఆవేదనలో, దుఃఖంలో, బాధలో నాకు శాంతి ఇవ్వలేని నువ్వు, నా కిప్పుడు అవసరంలేదు. కేవలం భర్తతో సుఖాన్ని అనుభవించడానికే భార్య నంపేద్దురాలయితే, అలాటి భార్య, అంటే నువ్వు నా కవసరంలేదు.

అన్ని బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాను. అన్ని మమతానుబంధాలు విసర్జించాను. విరక్తితో, నిస్పృహతో వెళ్ళిపోతున్నాను. ఎక్కడికో నాకే తెలియదు.

కానీ, ఒక్కటి మాత్రం చెబుతున్నాను. గుర్తుంచుకో!

జీవితం చాలా విచిత్రమయినది. అందులో స్త్రీ జీవితం చాలా క్లిష్టమైనది. అన్నివిధాలా అనుకూలుడయిన భర్త, సంసారము లభించడమే దుర్లభం. లభించినా వారి జీవితం సాఫీగా, చక్కటి పూలబాటలో సాగిపోవడమూ అరుదే.

కాని, అన్నీ లభించినా, అర్థంలేని పట్టుదలలతో, అసహనంతో, జీవితాన్ని వక్ర మార్గాలలో సాగించే నీలాటి అవివేకులు కూడా కొందరున్నారు స్త్రీలలో. ఒకప్పుడు మీ స్నేహితురాళ్ళయిన భారతి భవానులను గురించి చెప్పావు. వారిద్దరి వైవాహిక జీవితాలను గురించిన ఉత్తరాలూ చూపావు. ఈమధ్య వారిద్దరి జీవితాలు ఎలాగ ఎగమలుపు తిరిగింది నా స్నేహితులు కొందరు, అక్కడివాళ్ళు చెప్పగా విన్నాను.

పరిస్థితుల ప్రాబల్యంలో వక్రగతిని పట్టినా, వాళ్ళిద్దరు తమ ఆత్మ విశ్వాసంతో, వివేకంతో, బతుకులు చాలావరకు సక్రమ మార్గాలలోకి మళ్ళించుకున్నారు.

నీవు అలాగ కాదు. అన్నివిధాల అందివచ్చిన అవకాశాలను దుర్వినియోగం చేసుకున్న నీ జీవితం ఇక ఆ వక్ర మార్గంలోనే సాగక తప్పదు. ఎక్కడున్నా నువ్వు సుఖంగా ఉండటమే కాంక్షిస్తాను. అదే నా బలహీనత... వెళ్తున్నా.

సుధాకర్."

పట్టుదలతో, అవివేకంతో, బలవంతంగా తనను తాను హింసించుకుని, అస్థిపంజరంలా ఉన్న కల్యాణి, ఒక్కసారిగా వెనక్కు విరుచుకు పడిపోయింది! ఆమె చేతిలోని ఉత్తరం గాలిలో వంకరటింకరగా ఎగిరిపోయింది!

(సమాప్తం)